THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా.

విశాఖపట్నం అనుపత్రిలో చెడిపోయిన ఎత్తు రేయంత్రం అసెంబ్లీలో ప్రస్తావన
—2 వ పేజీ

ఆంధ్రపత్రిక

318614

రాయలసీమలో వివిధ ప్రాంతాలలో వర్షాభావం: సహాయానికై ప్రముఖుల విజ్ఞప్తి
—5 వ పేజీ

Regd. No M 1118 సంపుటం 40 సంచిక 111 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO మంగళవారము 21-7-1953

ఆంధ్రరాష్ట్రానికి కౌన్సిల్ అవసరంలేదని మద్రాసు అసెంబ్లీ నిర్ణయం

భారత ప్రధాని పండిట్ నెహ్రూ, నేపాల్ ప్రధాని ఎం పి కోయిరాలా— ఉభయులూ మొన్న ఆదివారం పాయింత్రం న్యూఢిల్లీ రాష్ట్రపతిభవనంలో కలుసుకొన్నప్పటి చిత్రం

ఆంధ్రతోపాటు పరిశిష్ట రాష్ట్రానికికూడ వద్దనే కమ్యూనిస్టు సవరణ ఓటమి

ఆంధ్రరాష్ట్రబిల్లు సవరణలపైచర్చ

మద్రాసు, జూలై 20 ఆంధ్రరాష్ట్రానికి ఎగువ శాసనసభ అవసరంలేదనీ, మద్రాసు రాష్ట్రానికి కావాలనీ మద్రాసు శాసనసభవారు ఇవాళ ఉదయం ఆంధ్రరాష్ట్ర బిల్లుపై చర్చచేసి తీర్మానించారు

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలకు కౌన్సిలు అవసరం లేదనే కమ్యూనిస్టు సభ్యులు కల్యాణసుందరంగారి సవరణను ఓటుకుపెట్టి 34 ఓట్ల తేడాతో ఓడిపోయినటుల స్పీకరు ప్రకటించారు సవరణకు అనుకూలంగా 82, ప్రతికూలంగా 126, తటస్థంగా 8 ఓట్లూ వచ్చినవి అసెంబ్లీ సభ్యులైన ఆంధ్ర మంత్రులు ముగ్గురు, కాకాముంది ఆంధ్ర శాసన సభ్యులు ఓటింగువేళ గైరు హాజరయ్యారు కాంగ్రెసు సభ్యుడు అలపాటి వెంకట్రామయ్యగారు, కృషికర్లోక్ సభ్యులు అచ్చన్న, పుంధరీకాక్షాచార్లుగారలు తటస్థంగా ఉన్నారు

కాంగ్రెసు సభ్యుడు వి. కృష్ణమూర్తిరావుగారు ఆంధ్రకు ఎగువ సభ ఉండాలని ఇచ్చిన సవరణను స్పీకరు ఓటుకుపెట్టారు. అది వీగిపోయింది ఓట్ల వివరాన్ని ఎవ్వరూ కోరలేదు

ఎం. కల్యాణసుందరంగారు 19 నుంచి 21 వరకు నిబంధనలకు సవరణలు ప్రతిపాదిస్తూ మద్రాసు, ఆంధ్ర రాష్ట్రాలకు రెంటికీ ఎగువశాసనసభ అవసరంలేదన్నారు. ఎన్ శ్రీ పరమస్వామిగారు మద్రాసు రాష్ట్రానికి కౌన్సిలు అవసరంలేదనే సవరణను, వావిలాల గోపాలకృష్ణయ్యగారు మద్రాసు, మైసూరు, ఆంధ్రరాష్ట్రాలకు కౌన్సిలు అవసరంలేదనే సవరణను ప్రతిపాదించారు.

వి. కృష్ణమూర్తిరావుగారు ఆంధ్ర రాష్ట్రానికి కౌన్సిలు ఉండాలనే సవరణను ప్రతిపాదించారు. 40 సభ్యులకు ఎక్కువగాకుండా ఉన్న లెజిస్లేటివ్ కౌన్సిలు ఆంధ్రకు ఉండాలనీ, ఎంపిక ఎన్నికైనదిగా ఉండాలనీ, ఎంపిక జామినేట్ చేయవలసిందీ అధ్యక్షులు సూచించాలనీ పి వెంకటస్వామిరెడ్డిగారు సవరణను ప్రతిపాదించారు. ఎన్ గోపాలమీనన్‌గారు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలుకు ప్రస్తుతం మద్రాసు అసెంబ్లీనుంచి ఎన్నుకోబడిన సభ్యులు మద్రాసు కౌన్సిల్లో సభ్యులుగా ఉండాలనీ, ఆ ప్రకారం శాసనాల్లో షెడ్యూలును సవరించాలనీ సవరణ తెచ్చారు.

బుర్రా సుబ్రహ్మణ్యం, రమణయ్యగారలను మద్రాసు కౌన్సిలు సభ్యులుగా ఉండాలనీ తెన్నేటి విశ్వనాథం గారు, శ్రీరంగం శ్రీనివాస

(3-వ పేజీ చూడుడు)

నిజామాబాద్ జిల్లాలో ఆదర్శ గ్రామ నిర్మాణం

నల్గొండ డిప్యూటీ కలెక్టరుచే 120 ఎకరాల భూదానం

సికిందరాబాదు, జూలై 20: ప్రస్తుతం నల్గొండ డిప్టీకలెక్టరుగావుంటున్న దోమకొండ రాజా ఉమాపతిరావుగారు ఒక ఆదర్శ గ్రామాన్ని నిర్మించడం కోసమై దోమకొండలోని తమ రాజధాని నగరమునూ, 120 యకరాల భూమినీ భారత సేవక సమాజానికి విరాళంగా ఇవ్వజూపినట్లు అధికార పూర్వకంగా తెలియచ్చింది

ఈ దోమకొండ నిజామాబాదుజిల్లా కామారెడ్డి తాలూకాలో భిక్కనూరు రైల్వేస్టేషనుకు 4 మైళ్ల దూరాన వుంది ఈ ఆస్తి అంచాలాగా రూ 2,00 000 ఖరీదు చేస్తుందని అంచనా వేయబడింది

రాజధాని సవరణలపై ఆంధ్ర కాంగ్రెసు శాసన సభ్యుల చప్పట్ల ధోరణి

మద్రాసు, జూలై 20 ఆంధ్ర రాజధాన్ని గూర్చి దర్శించడానికి మద్రాసు శాసనసభల కాంగ్రెసుపక్ష నాయకులు నీలం సంజీవరెడ్డి అధ్యక్షతనుమద్రాసుశాసన సభల ఆంధ్ర కాంగ్రెసుపక్ష శాసనసభ్యులు శాసనసభా కార్యాలయంలో నిన్న మధ్యాహ్నం గంటన్నర సేపు దర్శచేశారు

సమావేశానంతరం సంజీవరెడ్డిగారు "ఇంకా ఏమీ నిర్ణయం చెయ్యలేదు మళ్ళీ రేపు సమావేశమవుతున్నాము" అని చెప్పారు.

మొదట కృషికర్లోక్ పక్షనాయకులు గౌరు అచ్చన్నగారు తమపార్టీ వారు చేసిన నిర్ణయాన్ని సభ్యులకు తెలుపుతూ ముందు తిరుపతి సవరణకు తర్వాతి కాలేరు సవరణకు తమపక్ష సభ్యులు ఓటు చేస్తారనీ, తర్వాత ఓటు స్వేచ్ఛ ఉన్నదనీ తెలిపారట. విజయవాడ సవరణనుగూర్చి పరిచేస్తారా అని అడిగగా అప్పుడు ఏమిచేయదలిచారో ముందే చెప్పలేమని అన్నారట.

కోస్తా సభ్యులు కొందరు మాట్లాడుతూ కాంగ్రెసు పక్షంలో ఉన్న కొందరికి స్వేచ్ఛఇవ్వడం కొందరికి ఇవ్వకపోవడం కూడదు కాబట్టి స్వేచ్ఛ ఇవ్వాలనీ కోరినట్లు తెలుస్తోంది.

అధ్యక్షులు మాట్లాడుతూ కర్నూలు నిర్ణయం ఐకమత్యంతో కాంగ్రెసువారు ఇతరులుకలసి చేసినదనీ, విజయవాడ సవరణ కమ్యూనిస్టులదనీ, కాంగ్రెసువారు మూటకు కట్టుబడితే విధిగా కర్నూలును బలపరచవలసి ఉంటుందనీ సూచించారట విజయవాడ కావాలని గాని, తిరోవూరు కావాలని గాని కోరేవారు ఆంధ్ర అసెంబ్లీ కచ్చాన్ సవరణ పెట్టుకోవచ్చనీ నిన్నగాక మొన్న కర్నూలుకి ఓటు చేసి, ఇవాళ మళ్ళీ ఓటు చేయడం కూడదనీ, కాంగ్రెసువారు కమ్యూనిస్టు సవరణకు ఓటు చేసి కర్నూలు తీర్మానాన్ని ఓడిస్తే తర్వాతి పరిస్థితులను ఎదుర్కోవడానికి సంసిద్ధం గావాలని గూడా తెలియచేశారని తెలుస్తోంది సభ్యులు తమకు నచ్చిన పక్షానికి ఓటు చేయవచ్చునన్న దానిలో గూడా ఒక పరిమితి ఉన్నదనీ అల్లాగాకఅంతరాత్మను బాధ పెట్టి మరీ ఓటు చేస్తామని వారిని ఎవ్వరూ బలవంతం చేయలేరని చెప్పినట్లు తెలుస్తోంది.

విజయవాడ కావాలని కోరినవారు కమ్యూనిస్టు పాలకుడు తి వడలని పర్తించడం కూడదనీ విజయవాడపటణం కమ్యూనిస్టులు సొత్తు ఎంతో కాంగ్రెసువారి సొత్తూ అంటే పనీ, మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షనాయకులు ఇచ్చిన స్వేచ్ఛను పరిమితం చేయ రాదనీ కోస్తాసభ్యులు కొందరు వాదించారని తెలుస్తోంది

విజయవాడ సవరణకెగ్గిరే రాయలసీమ శాసనసభ్యులు కొందరు రాజీనామా నిస్తామని అంటున్నారనీ, వారి అభిమతాన్ని గుర్తించకూడా కాంగ్రెసు పక్షసభ్యులంతా వ్యవహరించాలని అధ్యక్షులు విన్నవించారట్ట ఈ విషయమై ఆలోచించడానికి ఇంకా వ్యవధి కావాలని కొందరు సభ్యులు కోరినందున అధ్యక్షులు 30 రాత్రి 8½ గంటలకు సభను వాయిదా వేశారు.

సింగ్మన్ రీ భారతీయ సేవలను కొరియాలో అడుగుపెట్టనివ్వడట

రీ అంగరక్షకుని ప్రకటన: ఐతే సైనిక ప్రతిఘటన

పాన్‌ముంజాన్‌లో ఉభయుల సమావేశం

పాన్‌ముంజాన్, జూలై 20 నేడిక్కడ కమ్యూనిస్టులు, మిత్రరాజ్యాల సంధాకోద్యోగులు సమావేశమై రాజాలు గంటపేపుసంతకాలను జరిపారు వీరు శాంతిగురించి సంతకాలు చేసారు. యుద్ధం ఎప్పుడు సమాప్తమవుతుందో నిర్ణయంకాలేదు ఈ సమావేశానికిముందు కిట్టుంది ఉద్యోగులు కొంతసేపు సమాలోచనజరిపారు

తక్షణం యుద్ధవిరమణ ఒప్పందంపై సంతకాలు చేసే విషయమై సంప్రదింపులు జరపటానికిసిన్నీ, కమ్యూనిస్టులు అంగీకరించటంలేదు ఈ సమావేశం జరిగి నేడు. పన్మోంజాన్‌లో రియన్ అనిప్పుడాన్ని అటంకపరచారనీ, అదేవిధంగా అటంకపరిస్తే మిత్రరాజ్యాల సభ్యులను తొలగిస్తామనీ, దక్షిణకొరియా యుద్ధఖైదీలకు ప్రతిపక్ష కమ్యూనిస్టులు తీసుకోవడమ్మనీ మిత్రప్రతినిధి హారిసన్ నిన్న హామీఇవ్వటంతో వ్యవహారం మళ్లీ దారిపడ్డది అయితే భారతీయులనట్లు దక్షిణకొరియన్ ప్రాతినిధ్యతనురించి ఉభయులూ ముందుగానే తేల్చుకోవాలని కమ్యూనిస్టులు స్పష్టపరిచారు.

ప్రస్తుతం మిగిలి ఉన్న విషయం యుద్ధవిరమణ హద్దులనిర్ణయం కాన్ కెందట్లో యుద్ధరంగ రేఖ నిర్ణయమయిన తరువాతి సుధ్యారంగంలోనూ, తదితర స్థలాల్లో కొన్ని మార్పులు వచ్చినవి. ఆ మార్పులన్నీ గుర్తించాలని కమ్యూనిస్టులు కోరవచ్చును.

మళ్లీసైనా వాస్తవాన్ని కిమ్‌ఇల్ సుంగ్ విలేఖరి యుద్ధవిరమణ కాపరకాలాలు తిరిగి కలిగి నిన్నటి తెలియజేస్తూ కింగ్మన్ రీ అంగరక్షకుని పెట్టి ఉండటం మాత్రం ఆపరమని హెచ్చరించారు

యుద్ధవిరమణ ఒప్పందంపై సంతకాలు చేసేనిమిత్తం తయారుచేయదలిచిన ఖరార నిర్మాణాన్ని కమ్యూనిస్టులు తిరస్కరించటంతో మళ్లీ ప్రారంభించాలని కందటిరోజు యుద్ధఖైదీలను రీ విడుదల చేయటంతో ఈ పని నిలుపబడ్డది

కమ్యూనిస్టుల వక్రబుద్ధికి న్యూయార్క్‌లో సమితివర్గాలు ఎంతో బహుధా విలపించినట్లుగా పంపిస్తున్నారు ఒకటి, రెండు రోజుల్లో ఒప్పందం కుదరవచ్చునని వాషింగ్టన్ వర్గాలు భావిస్తున్నారు

నేడు కొరియా పశ్చిమరంగంలో కమ్యూనిస్టులు దాడిచేసి అమెరికన్ సేనల ఆక్రమించిన 3 స్థావరాలను స్వాధీనపరుచుకున్నారు

ప్రావ్‌దా ఆరోపణ

ప్రావ్‌దాపత్రిక విన్న కొరియాకు న్యాయమైన శాంతిని పశ్చిమరాజ్యాలు విదేశాంగమంత్రుల సమావేశాన్ని వట్టి, యుద్ధవిరమణ జరపటానికి పశ్చిమ మిత్రరాజ్యాలు పన్నాగాలు పడుతున్నట్లు స్పష్టపడుతున్నదని అరోపించింది

ఉండదని టోకియో భావన

సేయూల్, జూలై 19: వెంటనే యుద్ధవిరమణ సంప్రదింపులు ప్రారంభించటానికి కమ్యూనిస్టులు అంగీకరించారని ఈవేళ ప్రకటన వచ్చిన వెంటనే దక్షిణ కొరియా అధ్యక్షులు సింగ్మన్ రీ తన విదేశాంగమంత్రి చ్యూంగ్ యాంగ్‌టాంగ్‌ని పిలిపించి, అత్యవసర సమావేశాలు జరిపారు అరగంటసేపు సంభాషించినదనుతూ, చ్యూంగ్, సమావేశాలను గురించి వివరించి నిరాకరించారు

ప్రెసిడెంట్ రీ అంగరక్షకుడు జాకబుమాత్రం రాయిటర్ విలేఖరితో మాటలాడుతూ భారతీయులను కానీ, పోలెండ్, చెకోస్లవేకియాల ప్రతినిధులను కానీ సింగ్మన్ రీ దక్షిణ కొరియాలోకి రానివ్వనని స్పష్టపరిచారు. కీబార్డ్ పత్రికా సంప్రదింపుల సమయంలో రీ పంపటానికి ఉన్న ఈ అంగరక్షకుడు ఆ సంప్రదింపులలో పైమాటాడుతేశాల వారినీ దక్షిణకొరియాలో అడుగుపెట్టనివ్వేది లేదనిరాబర్ట్‌సన్ గట్టి హామీనాకు ఇచ్చినట్లు తెలియజేశాడు

భారతీయుల రాకపట్ల దక్షిణ కొరియా ప్రాతినిధ్యతను గురించి ఉభయ పక్షాలూ ముందుగానే తేల్చుకోవటం అవసరమని కమ్యూనిస్టులు నేటి సమావేశంలో స్పష్టపరచి ఉన్నారు

"రీ విడుదల చేసిన ఖైదీల విషయమై రాజకీయ సమావేశంలో ప్రస్తావించే హక్కు మాకున్నది" అని కమ్యూనిస్టులు పెట్టిన మరొకవాద రీ అంగరక్షకుడు వ్యాఖ్యానిస్తూ అది కేవలం తమకు నిలుపుకోందుకు కమ్యూనిస్టులు పెట్టిన షరతేనని, ఆ ఖైదీలను మిత్ర ప్రతినిధులు పట్టులో లేరని వాళ్లకు తెలుసనీ అన్నారు.

దక్షిణకొరియన్ పైన్యం యుద్ధవిరమణపట్ల ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకుంటోంది. ప్రయత్నం ప్రతిఘటించదనే టోక్యోలోని మిత్రసైనికకార్యాలయవర్గాలు భావిస్తున్నారు రీ ఒక్కడే స్వతంత్రించి దాడిచేసి సఫలురులను నిలుపు చేస్తానుని, అతడి మీద కమ్యూనిస్టులు తర్జ తీసుకోవచ్చునని జనరల్ హారిజన్ చెప్పటం కూడా ప్రధానవిషయంగా ఇక్కడ భావించబడుతున్నది. ఇది రీని అదుపులో పెడుతున్నదని భావించబడుతున్నది ఖైదీలను తక్షణ జ్ఞాల సంఘానికి అప్పగించే నిమిత్తం, ముందుగా వారందరినీ కొరియా తీరంలో ఉన్న ఒక ద్వీపంలోకి చేర్చటం జరుగుతుందని ఇక్కడ ఊహించబడుతున్నది.

చిన్న మొత్తాల పొదుపు స్కీము

స్వతంత్ర దినంనుంచీ పెద్దఎత్తున ప్రచారం

న్యూఢిల్లీ, జూలై 19: చిన్న మొత్తాల పొదుపును గురించి స్వాతంత్ర దినం (ఆగస్టు 15) నుంచీ పెద్ద ఎత్తున ప్రచారం ప్రారంభిస్తారని తెలుస్తోంది

ఈ ప్రచారం ఇటీవలే ఏర్పడిన జాతీయ సంఘం అధ్యక్షత జరుగుతుంది హైకోర్టు న్యాయమూర్తి అధ్యక్షులు రాలుగావున్న ఈ సంఘం తొలి సమావేశం ఆగస్టు 3-వ జరుగనున్నది అందులో ప్రచారానికి వలసిన సన్నాహాలన్నిటినిగురించీ చర్చించి, ఏర్పాట్లు చేస్తారు

రాయలసీమ పాలిటెక్నిక్ కళాశాల యంత్రసామగ్రి

బళ్లారినుండి-కాకినాడకు మార్చాలని మద్రాసు ప్రభుత్వ ఉత్తర్వు

బళ్లారి, జూలై 20 బళ్లారి కాలూకాను అక్టోబరు 1 వ తేదీనుండి మైసూరు రాష్ట్రములో చేర్చుటకు భారత ప్రభుత్వం నిర్ణయించినందున, ప్రస్తుతం బళ్లారిలో ఉన్న రాయలసీమ పాలిటెక్నిక్ కళాశాలలోని, టెక్స్‌టైలు టెక్నాలజీ, ఆటోఎర్వీసు యంత్రములను కాకినాడలోని ఆంధ్ర పాలిటెక్నిక్ కళాశాలకు మార్చుటకు మద్రాసు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది

ఈ యంత్రముల ఖరీదు సుమారు 2 లక్షల రూపాయలు వీటిని రేపు కాగానికి ఆ కాగంపిస్తే, కాకినాడకు తరలించే ప్రయత్నాలు శీఘ్రమన్నట్లు తెలుస్తున్నది.

రాయలసీమపాలిటెక్నిక్ కళాశాలలో, ఆటో ఎర్వీసు విక్షణలో మంజూరైనంత మేరకు విద్యార్థులను చేర్చుకోవడం పూర్తిఅయింది టెక్స్‌టయిల్ టెక్నాలజీకోర్సు యిటీవలే యేర్పాటు చేయబడినప్పటికీ దాన్ని త్రిప్పేశారు

'భారతప్రభుత్వ ఆదేశాన్నిబట్టే లోబో ప్రభును కర్నూలుకుపంపడం జరిగింది'

అసెంబ్లీలో ముఖ్యమంత్రివివరణ

స్పెషల్ ఆఫీసర్‌గా వస్తున్న త్రివేదికి నగరంలో వసతి ఏర్పాట్లకు ప్రభుత్వశ్రద్ధ

మద్రాసు, జూలై 20 "మద్రాసుప్రభుత్వం శ్రీలోబో ప్రభు (ఐ సి ఎస్)ను భారతప్రభుత్వ కోరికపై ఆంధ్రతాత్కాలిక రాజధాని ఏర్పాటుచేయటానికి గల సౌకర్యాలను, గృహవసతులకు సంబంధించిన వివరాలను తెలుసుకొని వచ్చే నిమిత్తం కర్నూలుబిల్లాకు పంపినది ఈఉద్యోగి ఆంధ్ర తాత్కాలిక రాజధాని ఏర్పాట్ల విషయమై అందజేసిన నివేదికను, దానిమీద కార్యదర్శుల కమిటీ అభిప్రాయాలను భారతప్రభుత్వానికి పంపడమైనది," అని ముఖ్యమంత్రి రాజాజీ నేడు అసెంబ్లీలో తెలియజేశారు

(కర్నూలుగురించి శ్రీ లోబో ప్రభు నివేదికను ఆంధ్రపత్రిక లోగడ సంపూర్తిగా ప్రకటించింది)

"ఆ ప్రభుత్వోద్యోగి అందజేసిన తాత్కాలిక అభిప్రాయాలుగల నివేదిక యాభత్తూ పరిచారి ఎదుట పెట్టటానికి ప్రభుత్వం ప్రస్తుతం సిద్ధంగా లేదు కర్నూలులో తాత్కాలిక ఆంధ్రరాజధానికి అవసరమైన ఏర్పాట్లను కొనసాగించటానికి అక్టోబరు 1 వ తేదీ వరకు జరిగవలసిన వ్యయములు నిమిత్తం ఇండియాప్రభుత్వం రూ 40 లక్షల ఋణమును మంజూరుచేసినప్పుడు ఈ మొత్తాన్ని ఏ విధంగా వ్యయపరచవలసినదీ, ఏలాంటి ఏర్పాట్లు కొనసాగవలసినదీ నిర్ణయించే బాధ్యత భారతప్రభుత్వం శీఘ్రంగా నియమించబోతున్న ఉన్నతాధికారంగల ఒక స్పెషల్ ఆఫీసరుకు వుంటుంది ఆ స్పెషల్ ఆఫీసరు యీ సెలాఖరున తమ విద్యుక్త కార్యనిర్వహణకు ఉపక్రమిస్తారు" అని కూడా ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాలాచారిగారు నేడు అసెంబ్లీలో శ్రీయుత వి రామారావుగారి ప్రశ్నకుసమాధానంగా చెప్పారు

కర్నూలువల్లి అక్కడి సౌకర్యాల గూర్చి నివేదించిన ఆఫీసరు రిపోర్టులో నిము ఖ్యాంశాలు ఒక ప్రకటనగా తయారు చేసివున్నాను ఆ పత్రికల కొన్ని ప్రతులను ప్రశ్న చేసిన గౌరవసభ్యునికి అవసరమైనవారి మరికొందరికి ఇవ్వగలను అనికూడా ముఖ్యమంత్రి గారు అన్నారు.

శ్రీ వి వి రావు: కర్నూలును ఆంధ్రరాజధాని చేయటానికి మాత్రమైన నిర్ణయం జరిగివున్నదుగదా శాసనసభ అభిమానం పొందకుండా ఆ అక్కడి ఏర్పాట్లు చేయటానికి అధికారులనీ ఏర్పాట్లకు ధనమును కెచ్చించడం సమంజసమేనా?

జ: ఈ ప్రశ్న యీ ప్రభుత్వానికి వేసినట్లు అనుకుంటాను. భారతప్రభుత్వం కోరికప్రకారం మేమీ ఏర్పాట్లు చేస్తున్నాం దీనిని ఈ విషయంలో చర్య తీసుకోకపోతే వేరేవిధమైన అభిప్రాయాలు వినవలసివస్తుంది

శ్రీ కాలకృష్ణశాస్త్రిగారు: ఆంధ్ర గవర్నరు ఆంధ్రేతరప్రాంతంలో అవగా, మద్రాసునగరంలో ఉండికలలనివడం తిగా ఉన్నది. నిజమేనా?

జ: అయన ఇప్పుడు స్పెషల్ ఆఫీసరుమాత్రమే. గవర్నరుకాదు. ఆంధ్ర రాష్ట్రవిధిజన, ఏర్పాట్లు సుముగ వ్యవహారాలను చూచుకోటానికి మద్రాసుప్రభుత్వస్థానానికి దగ్గరగాఉండవలసివున్నది కాబట్టి అయన ఇటుగాను, నేను గవర్నరుకలిసి ఏర్పాటు చేస్తున్నాము గవర్నరుకడా అదే ప్రశ్న కలేదు.

కర్నూలు మారుమూల వున్నదనీ, రైళ్ళ సౌకర్యాలులేవనీ, ఆహారాగ్యకరమైన వసతి, ఇతర వసతులు లేవనీ ప్రభుత్వోద్యోగ తన నివేదికలో సూచించారాయని ఒక సభ్యుడు అడిగగా కర్నూలు తాత్కాలిక ఆంధ్రరాజధాని కొనవలసినదుగూర్చి ప్రశ్న అయితే యీ సమస్యపై చర్చకు వచ్చినప్పుడు సర్వవిషయాలు మాట్లాడతామన్నారని ముఖ్యమంత్రిగారు చెప్పారు

శ్రీలోబో ప్రభుని నివేదికపై ముదిరాజు ప్రభుత్వం తమ అభిప్రాయాలేమైనా భారతప్రభుత్వానికి తెలియజేసిందా అని శ్రీయుత వి రామారావుగారు ప్రశ్నించారు.

సెలెక్టుకమిటీ విధిజన కమిటీ నిఘాధ్యులను పరిశీలించి అవిషయాలను వారి అభిప్రాయాలతోపాటు భారతప్రభుత్వానికి పంపడమైనది మద్రాసు ప్రభుత్వం సొంతంగా ఎట్టి అభిప్రాయము తెలుపలేదు

ఇజ్రేలీ విదేశాంగశాఖ సలహా మార్పు

దమస్కస్, జూలై 19 యిజ్రేలీ ప్రభుత్వ విదేశాంగశాఖను టెల్ అవీవ్ నుంచి జెరూసలేంకు మార్చడానికి జరిగిన నిర్ణయాన్ని అరబ్బు దేశాలు భద్రతామండలి ముందుకు తీసుకుపోతలుస్తున్నట్లు రాజకీయవర్గాలలో తెలిసింది ఈ మార్పు అరబ్బు యిజ్రేలీ యుద్ధవిరమణ పంథికి విరుద్ధమని అరబ్బుల వాదం

అరబ్బులీజియన్‌కు జోర్డాన్ ఖర్చు

అమ్మాన్ (జోర్డాన్), జూలై 19 జోర్డాన్ బడ్జెట్టులో మూటికి 58 శాతం అరబ్బులీజియన్ కింద ఖర్చుకే కేటాయించబడింది. యిందులో బ్రిటన్ గ్రాంటుగా యిచ్చిన 90 లక్షల మిలియన్ల స్టెర్లింగు, అప్పుగా ఇచ్చిన 15 లక్షల మిలియన్ల స్టెర్లింగు కూడా వుంది జోర్డాన్ కాసెం దీనార్, బ్రిటిష్ కాసెం సమానంగా కలిగినటువంటి లీజియన్ ఖర్చుకు బడ్జెట్టులో కేటాయించిన మొత్తం కోటీ ఏభైలక్షల దీనార్‌లు

24 హత్యలు జరిపిన అదిలాబాద్ 'ఘరానారౌడీ' శ్యామకోలం అరెస్టు

హైదరాబాదు జూలై 19: అదిలాబాదు యోక్మల్ జిల్లాలో 1942 1953 మధ్యన జరిగిన 24 హత్యలూ ఇందిపోటుల సందర్భంలో తెగ పెచ్చరిలాడుతూ వుండిన అదిలాబాదు గజ దుండగుడు శ్యామకోలం ఇద్దరు సహచరులతో వహ ఈనెల 15 వ తేదీనాడు పట్టుబడిపోయారు ఈ ఘరానా ఆసామికి ఆచూకీయిచ్చే వారికి రూ 1000 బహుమతి యిస్తానని హైదరాబాదు ప్రభుత్వంవారు రూ 500 ఇస్తానని అధ్యక్షదేశ ప్రభుత్వం ప్రకటనచేసిన సంగతి మీకు తెలిసిందే.

'హైద్రాబాద్‌ను తక్షణమే విభజించాలి'

హైదరాబాదు, జూలై 19 భాషల ప్రాతిపదికమీద హైదరాబాదు తక్షణ విచ్ఛిత్తినీ, దక్షిణ భారతంలో భాషారాష్ట్రాల తక్షణ నిర్మాణాన్నీ కోరుతూ ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైదరాబాదు శాఖ జనరల్ కౌన్సిలువారు నేడొక తీర్మానం చేశారు

జనరల్ కౌన్సిలు రెండు రోజుల సమావేశం నేటితో ముగిసిపోయింది. సంస్థానంలో కొనసాగుతూ ప్రబలిపోయివున్న నిరుద్యోగాన్నీ, యువజనుల-కార్మిక సంబంధాలను గురించి కూడ మరికొన్ని తీర్మానాలు చేశారు. నిరుద్యోగ నివారణ విషయంలో ప్రభుత్వంవారు అశ్రద్ధ వహించడం శోచనీయమన్నారు. ఈ సమస్యా పరిష్కారానికి కుటీర పరిశ్రమల అభివృద్ధి, తీవ్రసాగుబడి విధానమూ, చిన్నా పెద్ద పరిశ్రమల కాపాడుకోవ్య విస్తరణా తగినమార్గాలు కొనగలవని కార్మికులు సూచించారు.

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ ఆషాఢ శుక్ల దశమి 1953 సం॥ జూలై 21 మంగళవారం మంగళ దశమి రా 1-1 వరకు రా 8 55 వర్జ్యం రా 1-2 ల 2 41 వ
శుక్ల ఏకాదశి జూలై 22 బుధవారం బు॥ ఏకాదశి రా 12 52 అనూ రా 9 8 వర్జ్యం రా 8-11 ల 4 47 వ.

ఆంధ్రపత్రిక

ఒడుకలయక తొలిపలికిన పత్రిక
ముద్రణయను దన పనలందుకొ రగి ఆ
పొదుటను పనిచేయుటకొ కొరకుయను
పరమరమ్యపత్రికయగు పెద్దన్ (మహాకవి)

శ్రీ విజయ సం॥ ఆషాఢ శుక్ల దశమి
మంగళవారం

ప్రాచ్య ప్రపంచ సమస్యలు

వారం రోజులలో కొరియా యుద్ధం పరిసమాప్తంకావచ్చు. సూయజ్ తగాదా పరిష్కారానికి బ్రిటన్, ఈజిప్టు ప్రతినిధులు తిరిగి సంప్రతింపులు ప్రారంభించనున్నారు.

గత వారాంతమున వాషింగ్టన్, కైరోలనుంచి వచ్చిన ఈ వార్తలు సైరాన్యంతో, నిస్పృహతో క్రుంగిపోతున్న ప్రపంచానికి, భవిష్యత్తును గురించి ఓంత ఆశ కల్గించినవి

కొరియా యుద్ధం ప్రారంభమై మూడు సంవత్సరాలైనది సూయజ్ కాలువ తగాదా పరిష్కారానికి ఆరు సంవత్సరాలుగా ప్రయత్నాలు జరుగుచున్నవి దూరప్రాచ్యానికి, మధ్యప్రాచ్యానికి సంబంధించిన ఈ రెండు ప్రధాన సమస్యలు శాంతియుతంగా పరిష్కారంకానిపక్షంలో తృతీయ సంగ్రామం అనివార్యమనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది

కనుకనే ఈ రెండు సమస్యల పరిష్కారానికి సమాత్రం అవకాశం కన్పించినా, పరిష్కారం కానున్నవని ఆశకల్గినా ఇందు నిమిత్తం జరిగే ప్రయత్నాలు ఎట్లు పర్యవసించునో యని అత్యంత ఆసక్తితో గమనిస్తున్నారు ప్రపంచ ప్రజలు

దక్షిణ కొరియా అధ్యక్షుడు సింగ్మన్‌రీ అడ్డుతగిలియుండని పక్షంలో ఈ పరికి యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం జరిగి యుద్ధం పరిసమాప్తమై యుండెడిది ఉత్తర కొరియన్లుకూడా సమితి ప్రతినిధులు ఇచ్చిన హామీలను అంగీకరించి, ఒడంబడికను దక్షిణ కొరియా పాటించునట్లు చూచే బాధ్యతను సమితికి వదిలి వేయుటకు మొదటనె సమ్మతించిన, రాజకీయ సమాధానము కూడా ప్రారంభమై యుండెడిది.

నిశ్చయమైన కాలహరణం కొంత జరిగినప్పటికీ, ఇందు వలన కొంత జనసమ్మతం కలిగినా కమ్యూనిస్టు ప్రతినిధులు ఇప్పటికైనా, తమకేది ప్రయోజనకరమో తెలుసుకొని ప్రవర్తించుట హర్షింపతగినది కమ్యూనిస్టుల వైఖరిలో మార్పు వచ్చుటకు సోవియట్ ఈవగ్రహ రాజ్యాల్లోని ఇటీవలి సంక్షుభిత పరిస్థితులు కారణం కావచ్చు

యుద్ధవిరమణ ఒడంబడిక అమలు విషయంలో కమ్యూనిస్టుల ప్రశ్నలు అందును సమితి ప్రతినిధు లిచ్చిన సమాధానములను గమనించిన, ఇటు దక్షిణ కొరియా గాని, అటు ఉత్తర కొరియాగాని ఏమాత్రం తొందరపాటుగా ప్రవర్తించినా తిరిగి అంతర్యుద్ధం ప్రజ్వరిల్లే ప్రమాదం వున్నట్లు కన్పిస్తుంది ఒడంబడికను సింగ్మన్‌రీ భంగపరచిన, సమితి తటస్థంగా ఉండవచ్చును కాని ఉత్తర కొరియన్లే యుద్ధవిరమణ ఒడంబడికను భగ్నం చేయుటకు ప్రయత్నించిన, ఒడంబడిక మరతులకు విరుద్ధంగా ప్రవర్తించిన సమితి తిరిగి అట్టి ప్రయత్నములను ప్రతిఘటింపవలసి యుండును ఏ పక్షము యుద్ధ విరమణ హద్దును అతిక్రమించినా, రెండవపక్షము, అదిసాకుగా తీసుకొని తన అంతిమ లక్ష్యసాధనకు తిరిగి సైనికపర్యవసానను సాగించిన ఈ మూడు సంవత్సరములు ప్రజాస్వామిక శక్తులు చేసిన త్యాగములన్నీ నిరర్థకములగును రాజకీయ సమాధానం జయప్రదమగు వరకూ కొరియాలో పరిపూర్ణమైన శాంతిని స్థాపించి, సంరక్షించవలసిన బాధ్యత సమితిదే

తిచ్-ఇండోనీషియా తగాదా పరిష్కారం తరువాత ఐక్యరాజ్య సమితి సాధించిన ఘనవిజయం ఇదే

జర్మనీ అంతటా ఎన్నికలు జరిపి, తూర్పు పశ్చిమ జర్మనీల ఏకీకరణకు తూర్పు జర్మనీ ప్రభుత్వం సమ్మతించిన్లైతే ఉత్తర కొరియాకూడా కొరియా ఏకీకరణకు సమ్మతించి, సమితి ఆజ్ఞానుసారం కొరియా అంతటా ఎన్నికలు జరుపుటకు సిద్ధపడిన దూరప్రాచ్య సమస్యలన్నీ పరిష్కారం కాగలవు

కొరియా యుద్ధ విరమణ ఒడంబడికను సాధించుటలో ఇరు పక్షాలూ ఆఖరుదశలో ప్రదర్శించిన వైఖరిని, అనుసరించిన విధానాన్ని బ్రిటన్, ఈజిప్టులు గమనించి అదే విధంగా ప్రవర్తిస్తే సూయజ్ తగాదా పరిష్కారమై ప్రాచ్య ప్రపంచంలో శాంతి సుస్థిరం కాగలదు

రాజధాని నిర్ణయ సవరణ సమస్య

మన రాష్ట్రానికి రాజధాని విషయంలో పూర్వ నిర్ణయాన్ని పునః పరిశీలించుటకు ఇప్పుడు అవకాశం ఏర్పడింది బిల్లులోని ఏడవ షెడ్యూలులో రాష్ట్రానికి రాజధానికి సంబంధించిన భాగంలో 'కర్నూలు'ను తొలగించి 'విజయవాడ'ను ప్రవేశపెట్టినంత మాత్రాన జూలై 5 నిర్ణయం రద్దుకాదు విజయవాడ రాష్ట్రానికి రాజధాని కాదు రాష్ట్రానికి సంబంధించిన సవరణలలో ఏ సవరణ అంగీకరింపబడినా అందువల్ల స్పష్టమయ్యేవిషయం ఒక్కటే- జూలై 5న రాజధాని విషయంలో తాము చేసిన నిర్ణయాన్ని సవరించుట అవసరమైనట్లు ఆంధ్ర సభ్యులు గుర్తించారు అన్నది

జూలై 5 నిర్ణయం తిరుగులేనిదికాదనీ, ఆ నిర్ణయాన్ని మార్చుకునే అధికారం ఆంధ్ర అసెంబ్లీకి వున్నదని, ఆంధ్ర అసెంబ్లీ ఆ అధికారాన్ని ఎప్పుడైనా వినియోగించుకోవచ్చునని మేము మొదట్నుంచీ చెప్తూనే వచ్చాం ఆంధ్ర రాజధానిని నిర్ణయించే అధికారం మద్రాసు అసెంబ్లీకిగాని, కేంద్ర పార్లమెంటుకుగాని వుండరాదు అట్టి అధికారం ఆంధ్రులకు లేదుకూడా ప్రధాన మంత్రి నెహ్రూకూడా ఇప్పటికీ ఆంధ్ర రాజధాని విషయంలో మార్చి 25 ప్రకటనలో వెల్లడించిన అభిప్రాయంలోనే వున్నట్లు తెలుస్తున్నది ఆంధ్ర ప్రజాప్రతినిధులు తమకు ఇష్టమైన ప్రదేశంలో తమ రాష్ట్ర రాజధానిని నిర్ణయించుకోవచ్చును స్వతంత్రంగా వారికి ఆ హక్కువున్నది నిర్ణయించే హక్కు వున్న వారికి ఆ నిర్ణయాన్ని మార్చేహక్కుకూడా వున్నది ప్రధానమంత్రి నెహ్రూ ఈ విషయాన్నే ఆంధ్రనాయకులకు ఇటీవల స్పష్టంగా కూడ్సిన్నట్లు తెలుస్తున్నది.

ఈ హక్కును పురస్కరించుకొని కృషికార్-లోక్ పార్టీ, కమ్యూనిస్టుపార్టీ, ఒక రిద్దరు స్వతంత్రులు "కాకినాడ రాజధాని కర్నూలు" అన్న బిల్లు భాగానికి సవరణలు ప్రతిపాదిస్తున్నారు కాంగ్రెస్, ప్రజాసోషలిస్టు పార్టీలు మాత్రం సవరణలను ప్రతిపాదింప సంకల్పించలేదు

కాంగ్రెసు పార్టీ వారాన్యరూ సవరణలను ప్రతిపాదించి యుండక పోవచ్చును విజయవాడ సవరణను తిరిగి కమ్యూనిస్టుపార్టీయే ప్రతిపాదింప సంకల్పించి యుండవచ్చును అయినా కాంగ్రెసు పక్షంవారు తిరుపతి సవరణను తప్ప మరొక సవరణను విచారింపకుండుటకు వీలు లేదు. అసెంబ్లీలో రాగల అన్ని సవరణలనూ కాంగ్రెసుపార్టీ పరిశీలించాలి ఇతర క్లాజులకు వచ్చిన సవరణలపై ఏ వైఖరిని ప్రదర్శించాలో నిర్ణయించుకున్నట్లు రాజధానికి వచ్చిన సవరణలను విచారించి వాటి విషయంలో కాంగ్రెసు పక్ష సభ్యులు ఏవైఖరిని అవలంబించాలో నిర్ణయించుకొనవలసి యుండును పరిహార్దుల విషయంలో పార్టీ అవధులను అధిగమించి వోటుచేయకల్గినవారు రాజధాని విషయంలో భిన్న విధానాన్ని ఎందుకు అనుసరించాలి?

ఎవరు ఏ సవరణను ప్రతిపాదిస్తున్నారనిగాని, ఏ పార్టీవారు ఏ ప్రాంతంలో రాజధాని వుండాలని కోరుతున్నారనిగాని, ఏ నాయకుడు ఏ పట్నాన్ని అభిమానిస్తున్నాడన్నదిగాని విచారణీయాంశం గాదు ఒక వర్గం వారు ఒక పట్నాన్ని అభిమానించారని ఇతరులు ఆ పట్నాన్ని ద్వేషించి ప్రయోజనం లేదు అలా చేయడంవల్లనే కర్నూలు కాకినాడ రాజధాని అయింది వివిధ పార్టీల వారు జూలై 5కు ముందు ఈ విధానాన్ని అనుసరించడంవల్లనే కాకినాడ రాజధాని మనకొక క్లిష్ట సమస్య అయింది

విజయవాడ ఏ ఒక పార్టీకి సంబంధించిందిగాదు కమ్యూనిస్టుపార్టీతప్ప ఇతర పార్టీల వారు విజయవాడను కాకినాడ రాజధాని నిర్ణయ సందర్భంలో విచారించ లేకపోయిన ఆ తప్పు కమ్యూనిస్టులదీగాదు, విజయవాడదీగాదు దరిద్రమను, వాస్తవిక పరిస్థితులను గుర్తించ లేకపోయిన నాయకులది, వారు నాయకత్వంవహించిన పార్టీలది

న్యాయమూర్తివాంచూ ప్రతిపాదించిన విజయవాడ - గుంటూరు ప్రాంతంలో కాకినాడ రాజధానిని ఏర్పాటు చేసుకొనుటకు ఎవరికీ ఎట్టి అభ్యంతరమూ వుండ నవసరంలేదు అది కమ్యూనిస్టుల సూచనగాదు, ఏపార్టీ సూచనగాదు. న్యాయమూర్తి వాంచూ సూచన ఏ ఒక్క పట్నం విషయంలోనూ సమర్థన అంగీకారం ఈ ప్రాంతం విషయంలో కుదురుతుంది ఈ ప్రాంతంలో ఏ ఒక రాజకీయ పక్షానికిగాని, వర్గాలకుగాని ప్రాబల్యం లేదు

ఈ విషయాన్ని ఆంధ్ర నాయకులందరూ గమనించి పరస్పర సంప్రతింపులద్వారా అంగీకారానికి వచ్చిన రాజధాని నిర్ణయ సందర్భంలో ఉత్పన్నమైన రాజకీయాలన్నీ సమసిపోగలవు తాము నిర్ణయానికి రాజాలక తమ అనుచరులకు నిర్ణయ స్వాతంత్ర్యాన్ని వ్యక్తిగతంగా నాయకులకు గౌరవప్రదంగా దుకాయకులు సహకారానికి రాలేకపోయిన సందర్భంలో ఎట్టి మనస్పర్థలూ లేని స్వేచ్ఛను సభ్యులకివ్వక తప్పదు సభ్యులు తమ స్వేచ్ఛను ఉపయోగించుకొని చేయు నిర్ణయాన్ని అంగీకరింపగల నాయకులు, సభ్యులకు సమ్మతమైన నిర్ణయాన్ని చేయలేరా?

వర్గప్రయోజనాలకు, వ్యక్తిగత 'ప్రతిష్ఠ'లకు అతీతంగా నాయకులు ప్రవర్తించ కలిగినాడు వారు అఖిలాంధ్రమూ హర్షించగల నిర్ణయాన్ని ఏకగ్రీవంగానే చేయగలరు

రాష్ట్ర శాసనసభ్యునిపై దౌర్జన్యం: అరెస్టు

సభ్యుల హక్కులకు భంగం

కాదని స్పీకరు రూలింగు

ముదరాబాదు, జూలై 20 "అసెంబ్లీ సభ్యుడు పరిధిలోనున్నప్పుడు గాని, వెడుతున్నప్పుడుగాని దౌర్జన్యం లేక అరెస్టుజరిగిన హక్కులకు భంగంకలిగినట్లే నన్నుందని స్పీకరు శ్రీ శివమన్నుగంటివారు ఇవాళ అసెంబ్లీలో శ్రీ ఎన్ కె పలనిస్వామిపై ముఖ్యమంత్రి కోయంబత్తూరుజిల్లా పర్యటన సందర్భమున దౌర్జన్యం జరిగిందనీ, వారిని నిర్బంధించారనీ ఆందోళన సభ్యుల హక్కులకు భంగం కలిగిందని శ్రీ కె సి గోపాలన్ తెచ్చిన ప్రివిలేజస్ తీర్మానమును త్రోసివేశారు.

అసెంబ్లీ ఇవాళ స్పీకరు శ్రీ శివమన్నుగంటివారి అధ్యక్షతనుండ ప్రశ్నోత్తరాలు ప్రారంభమైనప్పుడు ప్రశ్నోత్తరములు అయిన వెంటనే శ్రీ కె సి. గోపాలన్ (బుల్ బార్) శ్రీ ఎన్ కె పలనిస్వామి యం యల్ ఎ మరియు నిర్బంధించినందున సభ్యుల హక్కులకు భంగం కలిగినదని ప్రతిపాదించిన ప్రివిలేజస్ తీర్మానంపై చర్చజరిగింది ముఖ్యమంత్రి శ్రీ ఎన్ కె పలనిస్వామి నిర్బంధంగురించిన ఉదంతమును వివరించారు. శ్రీ ఎన్ కె పలనిస్వామి ముఖ్యమంత్రి చెప్పినది యదార్థంకాదని ఖండించారు. సభ్యులకు బయట రక్షణ ఏమీలేకుండా వుండని గౌరవ సభ్యుని నిర్బంధం చాల తీవ్రమైన విషయం కనుక జాగ్రత్త విషయం తెలుసుకొనుటకు ఈ విషయము పై దర్యాప్తు జరిపి యాలని ముఖ్యమంత్రి శ్రీ తిరుమల రామిరెడ్డి అన్నారు. ఈ విషయం ప్రివిలేజస్ కమిటీకి తప్పక తగినదేనా సమకుంటున్నానని శ్రీ కె న్నెడి నిత్యానందంగారు అన్నారు. ఈ విషయం ప్రివిలేజస్ కమిటీకి రాదని రాంకోశేశుకు దీనికి బాలిక లేదని ముఖ్యమంత్రి చెప్పారు గౌరవ సభ్యులను బ్రాసిఇచ్చినకారణానికి జాగ్రత్తగా చెప్పినందుకు తీసుకోవాలి అని చాలా పున్నాయి. ఈ విషయంలో ప్రివిలేజ్ తీర్మానమునకు అవకాశమైన ఆధారంలేదు అరెస్టు చేయబడిన వారు అరెస్టు చేసినట్లు చెప్పారు అరెస్టు చేసినట్లయితే వెంటనె వారు స్పీకరుకు బ్రాసుకోవలసి వుంది అల్లా జరగలేదు కనుక ఇప్పుడు ప్రివిలేజ్ ప్రశ్నకు కాదు గౌరవసభ్యుడు వ్రాసిన విషయాలను దూషిస్తూ ప్రివిలేజస్ ప్రతిపాదనకు ఈ విషయంలో ఆధారం ఏమీలేదని ముఖ్యమంత్రి అన్నారు.

స్పీకరు: కామన్సు సభ్యులకు వున్న హక్కులు ఈ సభ సభ్యులకుకూడా వున్నాయి కాని ప్రివిలేజస్ ఏర్పాటు చేయుటకు వీలులేదు శ్రీ కె సి గోపాలన్ కొత్తహక్కులను సృష్టించాలంటున్నారు ఇక పలనిస్వామి తనపై దౌర్జన్యం జరిగిందని అన్నారు సభకు వస్తున్నప్పుడు లేదా వెళుతున్నప్పుడు గాని సభ్యునిపై దౌర్జన్యం జరిగితే ప్రివిలేజ్‌కింద వస్తుంది కనుక ఈ విషయం ప్రివిలేజ్‌కింద రాదు ఇక అరెస్టుకేయుట గురించి పిలిచే విషయాలలో తప్ప క్రిమినల్ కేసులలో అరెస్టుజరిగితే ప్రివిలేజస్ క్రింద రాదు. కనుక ఈ విషయం ప్రివిలేజస్ క్రింద రాదని స్పీకర్ రూలింగ్ ఇచ్చారు.

కాకినూర్, జూలై 19: పండుపర్వ ప్రణాళికలో ముఖ్యప్రదేశ్ కి నిర్మాణం చిన్న పెద్ద ప్రాజెక్టులలో జాలుగిండి నిర్మాణం కొంత ప్రారంభించబడినప్పటికి రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల జరిపిన సమీక్షలో ఈ నిర్ణయం చేసింది.

మార్గమధ్యంలో....

"దేశంలో నిరుద్యోగం అరోజురోజు తీవ్రంగా పెరిగిపోతున్నది। పంచవర్ష ప్రణాళికను మార్చుచేసియైనా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించాలంటున్నారు పెద్దలు,"
—సేమువల్ హెరాల్డ్ పొజిత్యంలో

విశాఖపట్నం ఆస్పత్రిలో చెడిన ఎక్స్‌రే యంత్రం

అసెంబ్లీలో ప్రశ్నకు ఆరోగ్యమంత్రి జవాబు

ముదరాబాదు, జూలై 20: ముదరాబాదు అసెంబ్లీలో ఈవేళ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ ఎం వీరభద్రంగారి ప్రశ్నకు సమాధానంగా విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి ఎక్స్‌రే యంత్రం 1953 జూలై 17 వ తేదీ నుండి చెడిపోయిందని ఆరోగ్యమంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు జవాబుచెప్పారు.

"అది ఉపయోగపడేలాగున చేయుటానికి ప్రభుత్వం యేమైనా చర్యలు తీసుకున్నదా?" అని శ్రీ వీరభద్రయ్యగారు అడిగగా, "ఇదివరకే అ యంత్రం రక్షించుటానికి ఆర్డరుఇచ్చామని అది రాగలదని ఆశిస్తున్నాము" అని మంత్రిగారు అన్నారు

కళ్యాణదుర్గంనుండి ధర్మవరానికి బస్సులు

కళ్యాణదుర్గంనుండి ధర్మవరానికి నూతనమార్గము మీద బస్సులు నడుపుతున్నారు రెండు బస్సులు ఆ మార్గంలో నడుపుతున్నాయని కొత్త బస్సుల మార్గాలకు విజ్ఞప్తులు వచ్చాయిగాని కొత్త పర్మిట్లు యివ్వబడలేదని ట్రాన్సుపోర్టు మంత్రి డాక్టర్ యం. కృష్ణారావుగారు శ్రీ యం లక్ష్మీనారాయణరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ప్ర: ప్రస్తుత బస్సులు నడుపుతున్నవారు ఒక కాంగ్రెసు పార్టీ మెంటు సభ్యుని బంధువైయున్న కారణమున యితరులకు పర్మిట్లు యివ్వబడలేదనే అభిప్రాయం సరియేనా?

జ: బస్సులు ఎవరి బంధువులు నడుపుతున్నదీ ప్రభుత్వానికి ఏమీ తెలియదు అవసరము అలోచించి పర్మిట్లు యివ్వబడుతుంది

జీవనభృతి బకాయిలు

జీవ భృతి బకాయిలు యివ్వకుండా మూసివేసినప్పుడు అనంతపురం జిల్లా పెనుగొండ కాలువకాలో 3800 దరఖాస్తులు డిప్టి మండలాధికారుండిన వని రెవిన్యూమంత్రి శ్రీ ఎం వి మాణిక్యవేలు నాయకరుగారు శ్రీ యం లక్ష్మీనారాయణ రెడ్డిగారి ప్రశ్నకు బదులు చెప్పారు.

ప్ర: రైతులు యిప్పటికే కారిపడ్డ యుండినప్పుడు అంత ఖర్చు అయి పోయి వ్యవసాయానికి అవసరమైన సమయం కేవ బాధపడుచున్నందున యితనికి జీవనభృతి బకాయిలను తిరిగి యివ్వటానికి ఉత్తరవు చేస్తారా?

జ: ఆ బకాయిలకొరకు యితర విధములైన బకాయిలిచ్చే విషయమును ప్రభుత్వం ఆలోచించగలదు

పౌరదళపు ఉత్పత్తిదార్ల సహకార సంఘం

శిక్షణ వ్యాపారములో అవసరమైన యిబ్బందులు ఉండే కారణమున కడపలో పౌరదళపు ఉత్పత్తిదారులు సహకారసంఘమును అట్టి యితర సంఘాలను రిజిస్టరు చేయడం మానివేయుటకు ఉత్తరవు చేయు జీ యం మరి సహకార మంత్రి శ్రీ పంతులు బ్రహ్మయ్యగారు శ్రీ పి వెంకటసుబ్బయ్య ప్రశ్నకు బదులు చెప్పారు.

శ్రీపిద్దకాపే గారు: అట్టి సహకార సంఘం స్థాపించి నిర్వహించుటానికి ఒక ప్రయత్నం చేయరాదా?

జ: రెండేండ్లక్రితం కడపజిల్లా రాజంపేటలో అట్టి సంఘ మొకటి యా 1820 రూపాయల మొదలు స్థాపింపబడ్డది అంతసహాయ్యం దానికి యిచ్చి బప్పటికి అది యిప్పుడు దివాలాతీసి నున్నది. అందువలన యీ వ్యాపారం లాభకరంగా సాగకపోతే కష్టమని తెలిసి ప్రభుత్వం అట్టి సంఘాలకు అనుమతి యివ్వలేదు

అనంతపూరు జిల్లాలో కాటిబెల్లం సహకార సంఘం

అనంతపురము జిల్లాలో మూడుకలు గీతగాండ్ల సహకార్యం కోసం పెద్ద సభ్యులతో 84-12 సం॥ క్రితం కాటిబెల్లం సహకార సంఘం స్థాపించబడ్డదని ముఖ్య విషయమని మంత్రి శ్రీపరిపాలి స్వామిగౌండర్ గారు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి ప్రశ్నకు బదులు చెప్పారు.

చిత్తూరు జిల్లాలో క్షామ ప్రాంతాలు

చిత్తూరుజిల్లాలో ముదనపల్లి తాలూకా తప్ప ముదనపల్లి తాలూకా, యర్రగారిపాలెం తాలూకా తప్ప జాయల్పాడుతాలూకా, రామసముద్రం మండలం తప్ప పుత్తూరు తాలూకా, చిత్తూరు ఆంధ్రగిరి, పుంగనూరు ప్రదేశాలుక్షామ ప్రాంతాలుగ్రంద వస్తవి

132 మైలు పనులు 5656 ఆకలితో తృప్తిపనులు 487 మైలు యిండ్రిగేషను పనులు 681 గ్రామాల నీటిసదుపాయ పనులు 2 స్థలాలలో కౌంటూర్ ఇండింగ్ పనులు చిత్తూరుజిల్లా క్షామప్రాంతాలలో జరుగుతున్నవి. 470 కాళీ ధరలు కూడా అన్నవి. మంచినీటి సౌకర్యాల లోపం చేయటానికి రూ 150 నుండి 1000 వరకు తగ్గించి పుకరుద్ధరించబడింది 243 గంజిశాలలు పని చేస్తున్నవి వాటితో పాటు విరివిగా బుజాలపంపిణీ జరుగుతున్నవి ధూమశిక్షణ నుదిరాయించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది ముదరాయే ప్రదేశాలలో యువకులనే పని చేయుటకు అట్టి క్రాంతాలలో శిక్షణ యివ్వటం జరగాలని అభిప్రాయపడినట్లు అని రెవిన్యూమంత్రి శ్రీమాణిక్యవేలు నాయకరుగారు శ్రీ టి కోటారామయ్య ప్రశ్నకు బదులుగా చెప్పారు

కలకత్తా ట్రాంఛార్జీల హెచ్చింపు

ప్రభుత్వ సూచనకు కంపెనీ ఏజంటు అంగీకారం

కలకత్తా, జూలై 19: ట్రాంఛార్జీల హెచ్చింపు విషయమై విచారించడానికి ఒక సంఘాన్ని నియమిస్తామని ప్రభుత్వం చేసిన సూచనకు ట్రాంవేస్ కంపెనీ ఏజంటు లీన్ అంగీకరించారు.

నగరంలో శాంతి

అక్కడక్కడ కాంబులు విపరీతం తప్ప కలకత్తాలో నేడు యిట్టి అల్లరులు జరగలేదు కాంబులవల్ల యువకులకు గాయాలు తగలలేదు నగరం ఈవేళ ప్రశాంతంగా వున్నది ప్రభుత్వ బస్సులు, ఇతర రవాణా సాధనాలు యథాప్రకారంగా నడుస్తూ వున్నవి ట్రాములుమాత్రం నడవడంలేదు.

కలకత్తా ప్రభుత్వం ఈవేళ ఒక ప్రకటన చేస్తూ కలకత్తాలో ఒక కాంబు ప్రేలింది ఒక స్త్రీకి ఒక బాలికకు ముగ్గురు కాంబులకు గాయాలు తగిలాయి, వీరిలో ఒక పిల్లవాడికి తీవ్రంగా గాయాలు తగిలాయి అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్ళి పోలీసులకిందని దుండగులను కోరుతూండగా బస్సుపుట్టుకు నిప్పుపెట్టి పరిపోయారు శ్రీ బసుపతిగారి ఆధ్వర్యంలో ఈవేళ శాంతిసంఘాలు జరిగినట్లు అని చెప్పుతున్నది

పదమూడేండ్లలో చోరీ 2 వేల రూపాయల సొత్తు అపహరణ

తుత్తూరు, జూలై 16: మొన్న రాత్రి పదమూడేండ్ల గ్రామంలో, యం వాగ పాలు చెట్టిగారింట్లో దొంగలు పడి నగలు, బట్టలు, రొక్కం వగైరా 2 వేల రూపాయల అపహరించారు పదమూడేండ్ల పబ్లిక్ ఇన్‌స్పెక్టరు శ్రీ పైరాకుమ్మయ్యగారు తుత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వెంకటరామిరెడ్డిగారు దర్యాప్తు చేస్తున్నారు.

స్థానికాభివృద్ధికోసం వేసిన 4 వేల చిన్నప్లాన్లు

ప్లానింగ్ కమిషన్ తీసుకుందినవని

సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయి వివరణ

న్యూఢిల్లీ, జూలై 19: "స్థానికాభివృద్ధి పనులకు సంబంధించిన స్కీములు నాలుగువేల పైచిలుకు ప్లానింగ్ కమిషనుకు చేరాయి వీటిని ఆయా ప్రాంతాల ప్రజలే తయారుచేసి తమతమ రాష్ట్ర ప్రభుత్వాలద్వారా పంపారు వీటిని పరిశీలిస్తే స్థానిక ప్రజలు ఈ విషయంలో ఎంత ప్రభావమైన ప్రయోజనకరమైన పాత్ర వహించారో వ్యక్తమవుతుంది" అని ప్లానింగ్ కమిషన్ సభ్యురాలు శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఇవ్వాళ తెలియజేశారు.

"ఈ స్థానిక పనులకుగాను ప్రణాళికలో 15 కోట్ల రూపాయలు కేటాయించారు. ఇందులో పుష్కలం ప్రజలకు ప్రోత్సహించి, వారి పనులకు తూచుకోటట్లు చేయటమే. ఇప్పటికి మద్రాసు, బొంబాయి, అస్సాం, ఉత్తర ప్రదేశ్ పనులకు మాత్రమే ఇట్టి స్కీములు వచ్చాయి మిగతా రాష్ట్రాలవి ఈ నెలాఖరులోగా రాకలవు బొంబాయి నుంచే 1600 స్కీములు వచ్చాయి. దేశంలో జరగవలసిన పనికి ఇది చిన్న ప్రారంభం మన్నాయి ఇట్లాంటివే మిగతా రాష్ట్రాలనుంచి కూడా వస్తవనుకొంటున్నాము. వీటిలో 1395 స్కీములను, త్వరగా ప్రారంభించే విధంగా, అమోదం ఇవ్వబడుతుంది.

అస్సాంనుంచి 147 ఉత్తర ప్రదేశ్ నుంచి 1500 స్కీములు వచ్చాయి మద్రాసు నుంచి 10 స్కీములు వచ్చాయి. ఇవన్నీ గుంటూరు జిల్లాకు సంబంధించినవే

ఇవన్నీ కూడా ప్లానింగ్ కమిషన్ నిర్ణయించిన మార్గాలకు అనుగుణంగా వున్నట్లే. కాబట్టి కొన్ని నీటి వనరులు, పాఠశాల భవనాలు, రోడ్లు మొదలైనవాటికి సంబంధించి వున్నవి ఈ పనులు త్వర త్వరగా జరిగేందుకు వీలుగా జాతీయాల కాదర అంది తగ్గిస్తే మంచిదని కొన్ని రాష్ట్రాలు కోరినవి వాటి స్థానిక అభివృద్ధిపనులు అన్ని వర్గం కిందికి కల్పేటందుకు కలిగిన అర్హతలు అన్నీ వున్న పనులన్నిటికీ, ప్లానింగ్ కమిషన్ అనుమతి పొందకుండానే ప్రారంభించే అవకాశం రాష్ట్రప్రభుత్వాలకి వ్యాపనిమాలించాము అయితే, రాష్ట్రప్రభుత్వాల ఆయా పనులనుగురించి జిల్లాకొకటి చొప్పున ప్రణాళికలు కమిషనుకు పంపాలనీ, పనులను మొదలుకాకముందూ, దరిమిలా అమోదించిన తర్వాతనే కేంద్రం గ్రాంట్లు ఇవ్వాలనీకూడా నిర్ణయించాము ఇందువల్ల కొంతవరకు ఆలస్యం జరగవలసిన అవసరంలేకుండా పోతుంది అని శ్రీమతి దుర్గాబాయి అన్నారు.

సంవాదికునివి లెఖలు

సహకార సంఘాల అభివృద్ధిని అరికట్టే ప్రయత్నం

అర్యా, గుంటూరుజిల్లా పొగాకు వుత్పత్తిదారు కొయ్యరు సహకార సంఘం 1947 వ సంవత్సరం నవంబరులో పొగాకు 1948 జీవనమండి క్రమాభివృద్ధి చెందుతూ వచ్చింది

ఆంధ్రదేశంలో పొగాకు బ్యాగన కొరకు 1 లక్ష 50 వేల టన్నుల బొగ్గు కోటా యిస్తుంటే దానిని రెండు లక్షల టన్నులకు పెంచి బ్యారన్ లైకులకు పక్షముగా పనయి చేయుటకు తీ వ్రప్రయత్నం లైకంగం తరవున కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ తమకు పక్షయి చేసిన కోటాను వివిధ మైన రిమార్కులు లేకుండా లైకంగానికి కేటాయించేస్తున్నారు.

మొత్తానికి సమయం అయ్యే 1 లక్ష 50 వేల టన్నుల పొగాకు కోటాలో 50% సాధారణ పోర్టులకు 50% కాదు బ్యారన్లకు యిస్తున్నారు. సాధారణ పోర్టులకు పక్షయి చేసేటప్పుడు 25% పై కంపెనీకి పక్షయి చేస్తున్నారు.

యీ సంవత్సరం కొత్తగా నమోదైన లైసెన్సుదారులు సాధారణ పోర్టులో కేటాయింపు జరుగుతే పొగాకు బొగ్గు పక్షయి చేయాలని యితరులను చేయమంటారేమో అందు సాధారణ పోర్టులో యిమ్మటికి కేటాయింపు జరగక తమ్మకార్కి బ్యారన్లకు మాత్రమే కోటాయిస్తామని అర్థరాత్రి పంపారు. యిలాంటి అర్థరాత్రి సహకార సంఘాలు పుకరయోగాన్ని పొందుతున్న లైకంగాన్ని నష్టపరుచుటకు సహకార సంఘాల అభివృద్ధిని అరికట్టుటకు మాత్రమే పుపయోగ పడుతుంది.

కనుక సెక్రటరీగారు తమ అర్థరాత్రి తమాషా ఉపసంహరించు కోవలసిందిగా కోరుతూ ప్రభుత్వం కలిగించు కొని మొత్తం కోటాను 2 లక్షల టన్నులకు పెంచి లోగడమాదిరిగానే 50% సాధారణ పోర్టులకు పక్షయి చేయాలని కోరుతున్నాను

వెల్లంకొండ వీరయ్య
గుంటూరుజిల్లా రైతుసంఘ కార్యదర్శి

* * *

అనంతపురంజిల్లాలో విద్యార్థుల ఆగడాట్లు

అర్యా, జిల్లాలో ముఖ్యంగా కదిరి, పెనుగొండ తాలూకాలలో విద్యార్థులు 6, 8 మైళ్ళు నడచివచ్చి గంజాయి హైస్కూళ్లకు పోతున్నారు కొందరు దమ్ము పుక్క వ్యక్తి కేస్తున్నారు. కొందరే విద్యార్థులు కదిపిది మరీ దాదాపుగా తున్నది ఈ కాలంకాదు చేతి గడియారాలు, ఉంగరాలు అమ్మేస్తుంటున్నారు. కళాశాలల్లో కీట్లు పోతే నడవాడు అర్థిక కారణాలేక తమకేమీ ఇంతిపడ్డకే తుంటున్నారు.

స్త్రీల హాస్టలులో యీ సంవత్సరం కనీస రక్షణ ఎక్కువ లేదు. అందు కేక దీన్ని మూసివేస్తున్నారు. కనుక కళాశాలలోను, హైస్కూళ్ళల్లోను రిజిస్టర్ హాస్టళ్ళను పెట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఇతర జిల్లాలవారు కూడా డబ్బులేక తుత్తకాల దూరాలకు జిల్లా విద్యార్థి కాండ రేకన కార్యదర్శి పేర పంపుతూ పనాయం కోరుతూ అని కోరుతున్నారు.

అనంతపురం: కె శుక్లరయ్య,
జిల్లావిద్యార్థి కాండరేకన కార్యదర్శి

* * *

ఆంధ్ర శాసనసభ్యులకు విజ్ఞప్తి

అర్యా, ఇంతివరకు శాసనసభలో ఆంధ్ర శాసనసభ్యుల బొగ్గారి విషయమును గురించి ఎంతో ఉత్సాహము చూపించారు. కాని అదే ఉత్సాహము తో బొగ్గారి ఆంధ్రులయొక్క పక్ష

'కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరడం అసంభవం'

ఇండియాతో ఇప్పటి బాంధవ్యమే ఉత్తమమైనదని గులాం మహమ్మద్ సాదిక్ అభిప్రాయం

శ్రీనగర్, జూలై 19 కాశ్మీర్ ప్రజలు తమ భవిష్యత్తు గురించి ప్రశాంతంగా ఆలోచించుకోవాలనీ, శుష్క నినాదాలకు గానీ, దాడులకు గానీ లోను కావద్దనీ కాశ్మీర్ రాజ్యంగ పరిషత్తు అధ్యక్షుడు గులాం మహమ్మద్ సాదిక్ ఇవ్వాళ ఒక విజ్ఞప్తి చేశారు

ఇక్కడి ప్రజల్లో గల బహాటంలో జరిగిన రైతుల సభలో ఆ వ్యక్తి న్యూఢిల్లీ కాశ్మీర్ కు ఇంకా విధేయంగా లేనట్లు చిత్రీకరించడం కాశ్మీర్ ప్రజల అనుకోవడం చిన్న తప్పు చేస్తే అని, కాశ్మీర్ పాకిస్తానులో చేరడం ఊహించలేనిదనీ రాష్ట్రపతి అన్నారు కడకోట్లీర్ ఆలయాల పరిరక్షణ గురించి ఆందోళన చెందుతున్నారు అని ఆయన ప్రస్తుత పరిస్థితి కాశ్మీర్ కు ఇంకా ఏర్పాటు ఏకైక మార్గమన్నారు.

తన ఉద్దేశాన్ని విస్పష్టీకరిస్తూ ఆయన ఇట్లా అన్నారు: కాశ్మీర్ ను విడిగానూ, భారతదేశం నుంచి విడదీసి కాశ్మీర్ ఆ దేశ పరిస్థితి తిరిగి పట్టి స్వతంత్ర కాశ్మీర్ ఆవేదన ఎల్లప్పుడూ కూడా నిరర్థకం అని ప్రజలు భావించడం మానుకోవాలి. ఇక కాశ్మీర్ పాకిస్తాన్ చేరితే కలకాశ్మీర్ నిర్మాణానికి అవకాశాలు పుంటాయి అనడం పొరపాటు. కాశ్మీర్ ఆలయాల పరిరక్షణ గురించి ఆందోళన చెందుతున్నారు అంటే కాన్స్టిటిషన్ ప్రకారం ప్రస్తుత అధికారం కక్షతి ఏర్పాటే ఏకైక మార్గమన్నారు.

తన ఉద్దేశాన్ని విస్పష్టీకరిస్తూ ఆయన ఇట్లా అన్నారు: కాశ్మీర్ ను విడిగానూ, కాశ్మీర్ ప్రజలు కాంగ్రెసు అధ్యక్షునితోనూ, కార్యకర్తలతో ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. తన స్వంత కార్యక్రమాలు ఒకరోజులో నిర్వాణ కార్యక్రమం నిర్వహించాలని ఈ యుద్ధ సంకల్పిస్తున్నారని తెలుస్తున్నది

పరిస్థా ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులాం మహమ్మద్ కూడా ఆదివారం ఢిల్లీలో ప్రధాని నెహ్రూతో సమావేశమై ఇట్లా అన్నారు: కాశ్మీర్ ప్రజలు ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితి కాశ్మీర్ ప్రజలు ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితి కాశ్మీర్ ప్రజలు ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితి

హరికృష్ణమేహతాబ్ రాజీనామా ఉద్దేశం

కాంగ్రెస్ అధ్యక్షునితో ఉత్తర ప్రత్యుత్తరాలు

కటక్, జూలై 18: కాంగ్రెసు పార్టీ పెంటిపార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా యిచ్చే ఉద్దేశ్యమును బయలుదేరిన శ్రీ హరికృష్ణ మేహతాబ్ పార్టీ అధ్యక్షుడు, శ్రీ ఎస్ నిజలింగప్ప, ఆ పదవికి రాజీనామా యిచ్చే విషయమై కాంగ్రెసు అధ్యక్షునితో, కార్యకర్తలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు తెలుస్తున్నది. తన స్వంత కార్యక్రమాలు ఒరిస్సాలో నిర్వాణ కార్యక్రమం నిర్వహించాలని తన కోరికలు తెలియచేయడం కాంగ్రెసు అధ్యక్షుడు ఆయన కంగారుపడి ఆయన కోరికలు తీర్చడానికి ఆయన ఇట్లా అన్నారు: కాంగ్రెసు అధ్యక్షుడు

మద్రాసు ప్రభుత్వానికి కడపజిల్లా ఋణం

కడప, జూలై 20: మద్రాసు ప్రభుత్వం కోసిన రోడ్లకు ఋణమునకు, కడప జిల్లాకుండి-శనివారంవరకూ 9 లక్షలు రూ. అప్పుగా ఇవ్వబడ్డట్లు తెలిసినది

అడమిన్ మల్టీవిటమిన్ ఫీడ్ (ద్రవము, పొడులు) కేంద్రీకృతము పశువులు, దీపాలు, పరిశోధనలకు

ఎంజిబి

మార్క్ విదర్ అయిల్

1500 I U విటమిన్ 'ఎ',

100 I U విటమిన్ 'డి' గలది.

గవర్నమెంటు ఆయిల్ ఫాక్టరీ, కోళ్లపోడు

మద్రాసు ఇండస్ట్రీసు & కామర్సు డిపార్టుమెంటు విభాగము

ఖ్యాతిగల స్విస్ నిర్మాణం



రెడ్ 1954 కిళ్లీ పూర్తి ఉక్కుతోనే ఆల్‌వాచ్ 17 జాయింట్స్ పెండర్ షాక్‌ప్రూఫ్ వజ్రపోమ, అందమైన స్విస్ పెట్టెతోను

రూ. 150/-

1 పూర్తిగా ఆటోమాటిక్, నిజమైన అంకెల 3 పూర్తిగా ఆటోమాటిక్ గిల్టు పుష్పెట్టు అంకెల రేడియం డిక్కలతో, 3 ఇంకెక్కు ఆటోమాటిక్ గిల్టు పుష్పెట్టు అంకెల రేడియం డిక్కలతో

ఎలెక్ట్రికల్ రకుల రేక 1 సంవత్సరము పూచీ అన్నిచోట్ల విక్రయింపబడును.

PAREKH WATCH SERVICE
375-77 SANDHURST ROAD
BOMBAY-4
GRAMS: CHRONAX TELE: 70568

1953-54 లో మీ అదృష్టము

ఏ వస్తువు కేవైన తెలుపుతూ, మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టుకార్డు వంపితే మీకు రు 1 4 0 కు (పోస్టేజీ వేరు) రాబోవు 12 నెలల పరికముల అనగా వ్యాపారంలో లాభనష్టములు, వర్షము ప్రమోషన్ గ్రాహ్యతలు జననం వివాహం మరణము, అప్పులు మున్నగు వివరాలు వంపుదుము మీ రకరకాల మానవులు గూడ ఇవ్వదగును

Sri Swami Satyanarain Jyotish Ashram,
(A P) Hoshiarpur, (Pb)

LION
(సింహము)
డీసెల్ ఇంజను
హారిజాంటల్, కోల్డ్ స్టార్టు
సింగిల్ సిలెండరు



10 హెచ్ పి రు 1,500/-
స్టాకుకుండి వర్క్సు గ్యారంటీ
యివ్వబడును
అమ్మకము & వర్షము చేయువారు
సోల్ ఏజెంట్లు:
హిందూస్థాన్
ఎలెక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్
రజి మి సెకండ్ లైన్ బీచ్
మద్రాసు
హెడ్ ఆఫీసు పోస్టు బాక్సు నెం. 4001 బొంబాయి

తూర్పు బెర్లిన్‌లో తిష్యజ్ఞ టాంకులు

తిరిగి పహారా ప్రారంభించినవట

బెర్లిన్, జూలై 18: తూర్పు బెర్లిన్‌లో తిరిగి 300 రష్యన్ టాంకులు నేటి ఉదయమునుంచి నీధులో పహారా ప్రారంభించినట్లు అశ్చర్యమండి పశ్చిమ బెర్లిన్ పోలీసు కార్యాలయాలకు చేరుతున్న వార్తలవల్ల తెలుస్తున్నది

ఈ టాంకులు పోలీస్ పేరుమీదుగా వున్న పృంగాటకంలో తిరుగుతున్నట్లు తూర్పు బెర్లిన్ అంతటాను, తూర్పుజర్మనీ అంతటాను తిరిగి కార్మికులు సైకాయింపు పమ్మెలు ప్రారంభించేసిన కారణంగా ఈ టాంకులను తిరిగి రష్యన్లు బయటకు తెచ్చినట్లు అర్థమవుతుంది తిప్పించుకు కొందరికైరై వచ్చినవజనం చెబుతున్నారు.

జూన్ 17 వ తేదీవాడు తాము చేసిన తిరుగుబాటు సందర్భంలో రష్యన్లు, వారి అనుచరులైన తూర్పు జర్మనీ కమ్యూనిస్టులు అరెస్టు చేసిన తమవాయకులను విడిపించుకోవ నిమిత్తం ఈ కార్మికులు ఈ పని చేస్తున్నట్లు, ఒక్క మార్స్‌బర్గ్ హాస్పిటల్ హాల్ బండ్ పనివాళ్లే దాదాపు 14 వేలమంది జాకా పనిచేస్తూ వున్నట్లు వీరు చెబుతున్న వర్తమానాలవల్ల తెలుస్తున్నది.

తూర్పు జర్మనీలో ఇంకా కార్మికుల ఆందోళన

తూర్పుజర్మనీ ఉపప్రధాని వాల్టర్ ఆల్ బ్రిట్స్, తూర్పుజర్మన్ కార్మికుల ఆందోళన ఇంకా తగ్గలేదని అంగీకరించాడు. విన్న ఒకచోట కార్మికుల పథిలో మాట్లాడుతూ ఈ ఆందోళనను రెచ్చగొట్టేవారిని పట్టిస్తే, తమ వారిని కోర్టులో పెట్టి విచారిస్తామని ఈయన ఉపన్యసించాడు. గృహనిర్మాణకార్యక్రమాలలో పనిచేసే కార్మికులు ఓడర్ - నీస్సీనదీతీరాన్నుండి మాట్లాడుతూ మేగాక, ప్రభుత్వ ప్రభుత్వ అనుకూలం చేస్తున్నట్లుగూడా ఆయన ఈ పథిలో మెరుపెట్టుకున్నారు.

తూర్పుజర్మన్ కార్మికులలో ఇట్టి భావాలు చెలరేగుతున్నాయి. కనుక, వారి భావాలకు కుట్టి చేయవలసిన అవసరం కల్గుతున్నదని, అట్లా చేస్తే తగాని, తూర్పుజర్మనీలో అల్లర్లు అగవని తమకు తట్టుతున్నదని, కమ్యూనిస్టు పార్టీ కార్మికుల నీతిగతులను బాగు చేసి, వారిని ఉద్ధరించడానికయితే ఒప్పుకుంటుందిగాని, అమెరికా వారి చేతుల్లో కీలుబొమ్మలై గల్గంతు చేసే వారితో మాత్రం మాట్లాడదని, తూర్పు జర్మనీలో అల్లర్లు జరిగితే, అందుకు బాధ్యులు అమెరికావారని కార్మికులంతా నమ్మరించాలని గూడా ఈయన ఈ ఉపన్యాసంలో చెప్పారు.

తూర్పు జర్మనీకి రష్యానుంచి వెన్న

దాదాపు 1400 టన్నుల వెన్నను రష్యా తూర్పుజర్మనీకి బట్వాడా చేసినట్లు రష్యన్ ఆధీనంలో వున్న బెర్లిన్ రేడియో ప్రకటించింది ఇప్పుడు రష్యా ఈ వెన్నను పంపిస్తున్నదిగా బట్టి, అమెరికావారు ఇస్తామన్న ఆహార ధాన్యాలను తిరస్కరించడంలో తూర్పు జర్మనీ ప్రజలు మరోఘనకార్యాన్ని చేశారని, ఎంతో లుబ్ధుగా ప్రకటించారని గూడా ఈ రేడియో ప్రచారం చేసింది అమెరికా ఇస్తానన్న ఆహారధాన్యాలను రష్యా విడిచారం గమ్యత్రి మాలటోవ్ తిరస్కరించిన తర్వాతి, తూర్పు జర్మన్ కమ్యూనిస్టు ప్రభుత్వం గూడా తిరస్కరించింది

రుమేనియాలో దౌర్జన్య చర్యలు

రుమేనియాలో ప్రభుత్వానికి విరుద్ధంగా దౌర్జన్య చర్యలకు దిగి, ప్రభుత్వం తారుమారు ఒక దుష్కారణంలో పాలుపడు పేల్చివేయడుకుగాను జూన్ 17వ తేదీనాడు కొంతమంది దౌర్జన్యదులను బుఖారెస్టులో ఉరితీసివున్నట్లు రుమేనియా అధికార వార్తా సంస్థ నేడు వెల్లడిచేసింది

అమెరికన్ విమానంద్వారా తూర్పుజర్మనీలో కరపత్రాలు

బెర్లిన్, జూలై 18: అమెరికావారి కాలాపు విమానంఒకటి వచ్చి రష్యా వారి ఆధీనంలో వున్న తూర్పుజర్మన్ విమానాశ్రయములమీద ఏవో కరపత్రాలను విసిరిపోయిందని ఆరోపణలు చేస్తూ సోవియట్ హైకమిషనర్ నేడు జర్మనీలోని పశ్చిమరాజ్యాల హైకమిషనర్లకు ఒక ఉత్తరం వ్రాశారు.

అమెరికా-స్పెయిన్ సైనిక ఒప్పందం

మాడ్రిడ్, జూలై 19: స్పెయిన్ అమెరికాలు చేసుకోబలపెట్టిన సైనిక ఒడంబడికలకు తమ మద్దతు తెలిపిన అంశాలపై తమకు పూర్తిగా తృప్తిలభించే గాని ఒప్పుకోబాలమని స్పెయిన్ విదేశాంగమంత్రి అలైనో మార్టిన్ ఆర్టాజో నన్నవన్నారు ఈ సందర్భంలో ఉత్తరప్రత్యుత్తరాలను జనరల్ ఫ్రాంకో స్వయంగా జరుపుతున్నారనీ, ఒడంబడికలపై సంతకాలు పెట్టే సమయం ఇదివరకు కంటే దగ్గరపడిందనిమాత్రం తాను చెప్పగలనని అన్నారు.

జర్మాలోని చైనా గెరిల్లా దళాలు

తరలింపుకు వాంగ్ ప్రభుత్వ ప్రయత్నం

పైకింగ్, జూలై 18 జర్మాలనుంచి జాతీయచైనా గెరిల్లాబలాలను ఖాళీచేసి తరలించడానికి చాంగ్ కై షేక్ ప్రభుత్వం అన్నివిధాల ప్రయత్నం చేస్తుందని ఆయన ప్రభుత్వంలోని విదేశాంగమంత్రి జార్జియే నేడు వ్యక్తం చేశారు

ఈ గెరిల్లా వ్యవహారాన్ని గురించి, బర్మా, అమెరికా, తాయ్‌లాండు, ఫ్రాన్సు ప్రభుత్వాల ప్రతినిధులు చర్చలు జరుపుతున్నారు.

చైనాతో మిత్ర రాజ్యాల వ్యాపారం

వాషింగ్టన్, జూలై 18: చైనాతో కమ్యూనిస్టేతర దేశాలవ్యాపారం కొరియాయుద్ధం ప్రారంభమయినప్పటి నుంచి 300 కోట్ల డాలర్లకు మించిపోయిందనీ, యుద్ధవిరమణతర్వాత ఇంకా అది ఎక్కువవుతున్నదనీ ఆమెరికా విదేశాంగశాఖ ఉపసంఘం నిన్నటికి తెలుపుతోంది. చైనాతో ఒక రాజీపడ్డం చేస్తు మరో రాజీపడ్డవ్యాపారం చేయడం ఉల్లంఘనకాదని ఆ సంఘం అభిప్రాయపడింది. ఇందువల్ల, కొరియాలో పోరాడుతున్న మిత్రరాజ్య సైనికుల ప్రాణాలకు హానికలిగిందనడంలో సందేహం లేదనికూడా సంఘం అభిప్రాయపడింది.

ఇండోనీషియాలో ప్రతిష్టంభన

మంత్రివర్గం ఏర్పరచ పెద్ద పార్టీనాయకుని అశక్తత

జకార్తా, జూలై 18: మంత్రివర్గం యేర్పరచడానికి తాను చేసిన ప్రయత్నం విఫలమైందని ఇండోనీషియాలో అన్ని పార్టీలకంటె పెద్దపార్టీ అయిన మసుమీపార్టీ నాయకుడు డాక్టర్ బరహాన్ నేటి రాత్రి ప్రకటించాడు.

46 రోజుల క్రిందట ఇండోనీషియాలో మంత్రివర్గ ప్రతిష్టంభన ఏర్పడింది మంత్రివర్గం యేర్పరచడానికి ముగ్గురు ప్రయత్నించి విఫలమైనారు అయ్యారు. ఈయన జాతీయోద్యమ సంఖ్యాబలంలో రెండోపక్షమయిన జాతీయపక్షంతో తనకు ఒప్పందం కుదరలేదని డాక్టర్ బరహాన్ అన్నాడు ఇయన డాక్టర్ హాట్టాకు తెలిపాడు

యిండోచైనాకు స్వాతంత్ర్య ప్రతిపాదన

వియత్‌నాం ఉపప్రధాని ఆశాభావం

సింగపూర్, జూలై 18 యిండోచైనాకు స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తానంటూ ఫ్రాన్సు చేసిన ప్రకటన నిజాయితీతో చేసినదే నని వియత్‌నాం తమకుతెలుపుతున్నదని, అందువల్ల తాను ఈ విషయమై వారితో సంతోషాలు జరుపుతానని వియత్ నాం ఉపప్రధాని లాంగ్ వాన్ హోవ్ నేడు ఇచ్చిన ప్రకటించారు.

కంబోడియా రాజవిధానాన్ని బట్టి, నీటో కైఖరిలో ఎట్టి మార్పురాదని, ఫ్రాన్సులోను మిత్రరాజ్యాలలోను పనిచేసి పని చేయడమే తమవిధానం అని గూడా ఆయన అన్నారు.

ఆస్ట్రేలియా కమ్యూనిస్టు కార్యాలయాలపై దాడి

బ్రిటిష్ రాజరికంపై విద్రోహ నేరారోపణ

సిడ్నీ, జూలై 17: ఆస్ట్రేలియా సమాఖ్యలో కమ్యూనిస్టుల కార్యాలయాలమీద, గృహాలమీద దాడి చేశారు

బ్రిటిష్ రాజరికాన్ని ఎలిజబెత్తును గూర్చి ప్రొపాగాండాతోను, బ్రిటిషు రాజరికాన్ని అప్రతిష్ఠ పాలుచేయాలన్న ఉద్దేశంతోను ఈ కమ్యూనిస్టులు ఏవో పత్రాలను తయారుచేశారని, తయారు చేసి పంచిపెట్టారని, వీరు దాడులను చేసినట్లు తెలుస్తున్నది

అంతేకాక రెండు సంవత్సరాలుగా ఆస్ట్రేలియా కమ్యూనిస్టుపార్టీ పట్ల విరుద్ధమైన చర్యలు జరుపుతూ దేశంలో సమ్మెలను ప్రోత్సహించడానికి, ముఖ్యమంత్రి న్యాయస్థానాన్ని అప్రతిష్ఠ పాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నట్లు గూడా తెలిసి, దాన్ని విరుద్ధం చేసుకోవడానికి గూడా ప్రభుత్వం ఈ దాడులకు ఉత్తర్వు చేసినట్లు తేలినదని తెలుపుతున్నారు

కొరియన్ దౌర్జన్యవాదులు ఘాతుకచర్య

రంగూన్, జూలై 19

పార్టిజన్ పడి మీద పాన్‌సుంచి మార్టిన్‌కు వెడుతున్న బర్మాప్రభుత్వ స్టీమరుంచిమీద కొరియన్ తిరుగుబాటు దార్లు బాంబేసి 30 మంది ప్రయాణీకులను చంపినట్లు వార్తలు వచ్చినవి ఇది రంగూనుకు 200 మైళ్లు అన్నయంగా జరిగింది.

పాలస్థృతిక సంఘ అధ్యక్షులుగా పైకా వెళ్ళిన ప్రఖ్యాత ఆంధ్ర నటకుడు చంద్రశేఖరంగారు

అదోని పురపాలకసంఘం ఉపాధ్యక్షుడు జస్టిస్ తిమ్మణ్ణగారు.

తటస్థరాజ్య సంఘంలో భారతదేశ ప్రతినిధి

ఆర్ కె నెహ్రూ నియమింపబడే సూచన

న్యూఢిల్లీ, జూలై 18 కొరియాలో యుద్ధవిరమణ సంధిపై సంతకాలు జరిగే సూచనలు ఎక్కువగా కనిపించటంతో ఏర్పడబోయే తటస్థరాజ్యాల సంఘంలో తమ ప్రతినిధిగా ఎవరిని నియమించవలసినదీ అని భారతప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ సందర్భంలో అక్కడికి వళ్ళవలసివున్న భారతసైనికులు కాయకుండగా ఒక ఉన్నతస్థాయిగల్గిన పెద్ద కార్యనిర్వాహక సంఘంలో సభ్యత్వానికి మాత్రం అనుభవంగల సివిలియన్ ఉద్యోగిని సంఘకార్యదర్శిగా తీసుకుంటున్నది విదేశాంగశాఖ కార్యదర్శి ఆర్ కె నెహ్రూను మీదుటనుంచుల ఎంపికగల రనుకొంటున్నారు.

ఆసియా అటల హోటేలు

భారతదేశం పాల్గొనాలని ఒలింపిక్ అసోసియేషన్ నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 19: వచ్చేవిడాది మనిలా (ఫిలిప్పీన్స్)లో జరిగే ఆసియా అటల పోటీలలో భారతదేశం పాల్గొనాలనీ, వాంకోవర్ (కెనడా)లో జరిగే కామన్వెల్త్ క్రీడలకు ప్రతినిధిగా ఒకటీమును పంపాలనీ భారతఒలింపిక్ అసోసియేషన్ కార్యవర్గం నిన్న నిర్ణయించి నిశ్చయించింది

అటబ్బుదేశాల అటల పోటీలలో పాల్గొనవలసిందిగా కమ్మని ఆహ్వానాన్ని, వ్యవధిలేనందున, నిరాకరించింది

జాతీయ అటల పోటీలను వచ్చే ఫిబ్రవరిలోగానీ, మార్చిలోగానీ జరపవలసిందని పర్యవేక్షణ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డును కోరింది జాతీయ క్రీడల అసోసియేషన్ అనుబంధ సంస్థగా చేర్చుకోవటానికి అంగీకరించింది

మణిలాకు అథ్లెటిక్, జంప్, పుట్‌బాల్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్సు లను పంపుతారు

ఉపఎన్నికలలో ప్రజా సోషలిస్టుల గెలుపు

ప్రజాదరణ సూచకమని కార్యవర్గ అభిప్రాయం

అలహాబాదు, జూలై 18 ఇటీవల జరిగిన పై ఎలెక్షన్లలో పి ఎస్ పి కలిగిన విజయాలు పార్టీ సిద్ధాంతాలకు మరియు, కార్యక్రమం యెడల ప్రజలకు అభిమానమున్నదనీ ఉత్తరప్రదేశ్ పి ఎస్ పి కార్యవర్గంవారు ఒక తీర్మానంలో తెలుపుతున్నారు

ఈ తీర్మానంలో ఈ క్రింది విషయాలున్నాయి "సంఘటితమైన పద్ధతిలో పార్టీ కృషి సాగిస్తే ప్రజల సౌకర్యాలకు తోడ్పడి, విశ్వాసం చేకూర్చుతుంది. విశ్వాసంతోనే అభివృద్ధి సాధ్యంకాదు

కాంగ్రెసుపార్టీ పై ఎలెక్షన్లలో మరీ మరీ ఓడిపోవడంవల్ల కాంగ్రెస్‌పట్ల ప్రజలకు విశ్వాసం సడిలిందని స్పష్టమవుతున్నది ఇటీవలి పరిస్థితులలో ఇతర ప్రజాపరిపాలనా రాజ్యాలలో జనరల్ ఎన్నికలు జరుగుతాయి

వీళ్లు సకలగొట్టకుండా పెట్టెలను సకలగొట్ట వలసేవి బాలట్ పెట్టెలు చేయించాలని, బాలట్ రక్షణకు పరిఅయిన రక్షణలు చేయాలని పరిశీలన జరుగుతున్నది.

బీహారు అస్సాంలలో వరదుల పొంగు

రోడ్లు, అనేక గ్రామాలు జలమయం

ముజఫర్ పూర్, జూలై 18 బీహారులో కోసీ, కాలం, కమ్లానదులేగాక, గండకి, భాగ్యవతి, లఖన్ దాస్ వరదులు గూడా పొంగి, తీరప్రదేశాలున్న గ్రామాలలోని ప్రజలకు నిల్వను నీడగూడా లేకుండా చేస్తున్నాయి. ఈ వరదల పొంగు ఇంకా పెరుగుతున్నట్లే వార్తలవస్తున్నాయి గాని, తగ్గుతున్నట్లు వార్తలు రావడంలేదు.

ముజఫర్ పూర్ జిల్లాలో పీతామర్హి సబ్ డివిజన్‌లో ఈ వరదలపొంగువల్ల రోడ్లన్నీ మునిగిపోయినాయి పర్తాల్ సబ్ డివిజన్‌లో రోడు అనేకం గంజులపడిపోయినాయి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి జిల్లా అధికారులు బోట్లను సిద్ధంచేస్తున్నారు

ఈ వరదలవల్ల పంటలకు పెద్దనష్టం సంభవించింది

బ్రహ్మపుత్ర వరదలు

అస్సాంలో బ్రహ్మపుత్రి, దిహింగ, సెబ్సా మొదలైన వరదలు పొంగిన కారణంగా దిబ్రూఘర్ సబ్ డివిజన్‌లో 90 గ్రామాలు దెబ్బతినిపోయినట్లు వార్తలు వస్తున్నాయి బ్రహ్మపుత్రిలోని దీవుల్లో వున్న గ్రామాల సంగతి ఏమయిందో తెలియడంలేదు లక్ష్మీపూర్ సబ్ డివిజన్‌లో సుబన్సిరి పొంగివచ్చిన కారణంగా అనేక గ్రామాలు నీళ్లల్లో మునిగిపోయినాయి

కోసీనదిలో బ్రహ్మాండమైన వరదలు

పాట్నా, జూలై 17: కోసీనది మరీ పొంగి, దర్భంగా జిల్లాలో మధుబనీ, సూపాల్ పరాన్, చిరేల్, సింఘియాబాలాలు నీళ్లలో మునిగిపోవడం, దాదాపు 8 లక్షల ప్రజలను కాపాడ ఇబ్బందులకు లోనుచేసినట్లు ఇక్కడకు వస్తున్న వార్తలవల్ల వ్యక్తం అవుతున్నది

ఒక్క ఈ జిల్లాలో, బలాత్, కమ్లా నదులుగూడా పొంగుతున్నట్లు, పూర్ పూర్ కాలాలో వ్యవసాయ భూములను నీళ్లలోనుంచి వేస్తున్నట్లు గూడా ఈ వార్తలు చెబుతున్నారు

మొదటిసారి కోసీనది వరదవచ్చి ఎప్పుడు దెబ్బతినకుండా ప్రతికేసి పంట అంతాగూడా ఇప్పుడు ఈ వరదతో దెబ్బతినిపోయింది ఇప్పటి ఈ వరదలవల్ల ముధేపూర్ కాలాకాగా దెబ్బతిన్నట్లు, అర్జతి ప్రజలకు సహాయం చెయ్యడానికి, వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చడానికి తగిన ప్రయత్నాలన్నీ జరుగుతున్నాయని దర్భాంగా జిల్లాకలెక్టరు ప్రకటించారు.

కోసీ, కాలం, కమ్లానదులు పీహారులో పుట్టినాయి ఈ నదులు నేడు పొంగినందువల్ల కాపాళాలన్నీ స్తంభించిపోయినాయి.

వర్తక సంఘ నైతిక ప్రమాణ పునరుద్ధరణ

నాగపూరు సభలో గవర్నర్ పట్టాభి ఉద్బోధ

నాగపూరు, జూలై 18: యుద్ధ సమయంలోను, యుద్ధానంతరము వర్తకసంఘ నైతిక ప్రమాణాలు పడిపోయినవి భూర్యంతరే కాదు న్యాయంగా ధర్మంగా ప్రవర్తించాలి అని మధ్యప్రదేశ్ గవర్నరు డా పట్టాభిసీతారామయ్యగారు నేడు యిక్కడ ఉద్బోధించారు.

యువభారత అగర్వాల్ మహాసభను ప్రారంభిస్తూ అగర్వాలులు సౌభాగ్యమును ఉత్పత్తిచేసే సంఘమవడంవల్ల వారు న్యాయరహిత లాభములు, ధర్మరహిత లాభములు కావాలి, సూర్కాటుకు వెళ్లితే తమ సొమ్ముకు న్యాయంగా రెండింతలకు రాదనో అంతకంటకు, వారికెంతో పనుకు వస్తుందనే మనుష్యుల్ని వర్తకులు ప్రలోభపెట్టగూడదు అని పారిశ్రామికులు 2 వేలకు పైగా వున్నాయి

1952 53 ద్వితీయార్థ భాగంలో దొంగతనంగా పనుకు లు చేరవేయ ప్రయత్నించినవారిపై మొత్తం 8 లక్షల 41 వేలరూపాయల జరిమానాలు విధించబడినవి

ఢిల్లీకి ప్రధాని నెహ్రూ పునరాగమనం

న్యూఢిల్లీ, జూలై 19 లండన్ నుంచి అలహాబాదులో రెండురోజులు గడిపి ప్రధాని పండిత నెహ్రూ యీ రోజు న్యూఢిల్లీకి తిరిగివచ్చారు.

నాగపూరు ఆంధ్ర క్లబ్

నాగపూరు, జూలై 17 క్లబ్ ఆవరణలో పోటీపాయంకాలం శ్రీ గాంధీ తిలాలపి క్రీడలు, బాపట్ల, వాలు పల్నాటియుద్ధం బుర్రకథ చెప్పారు చిల్లలి విశ్వనాథరావు, చిరంజీవరావు, త్రిపాదరావులు తమ నైపుణ్యంచే ప్రేక్షకులను ఆనందపరిచారు. సంబంధండయ్యగారు పుష్పగీతి నివారిని సన్మానించారు.

దాక్టరు కేసరి, బలిజేపల్లి కవి గార్ల మరణంపట్ల సంతాపం

ఖర్గపురం, జూలై 15: ప్రాచీన ఆంధ్ర రచయితలసంఘ కార్యవర్గంవారు పరూపకమైన డాక్టరు కె ఎస్ కేసరి, కవి తాళాధిపతి బలిజేపల్లి లక్ష్మీకాంతకవి గారల మరణమునకు సంతాపం తెల్పుతూ వారి ఆత్మలకు శాంతికలగాలని భగవంతుని ప్రార్థిస్తూ తీర్మానించారు. తీర్మాన తీర్మానం [illegible]

ఇజ్రేల్ దౌర్జన్యవాది జైలునుంచి పరారీ

టెల్ అవీవ్, జూలై 17: ఇజ్రేల్‌లో ప్రసిద్ధుడైన దౌర్జన్య వాది షిమన్ కేసర్ నేడు జైలునుంచి తప్పించుకు పారిపోయాడు పోలీసులు దేశం అంతటా అతనికోసం ఇప్పుడుగాలింపు ప్రారంభం చేశారు.

నల్లమందు విక్రయంపై ప్రత్యేక శాసనం

హైదరాబాద్ ప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, జూలై 19: నల్లమందు క్రయవిక్రయాలను క్రమబద్ధం చేసేదొకటి, ఇప్పు అడ్డలను అరుపు అణుపుల్లో పెట్టేవి ఇంకొకటి రెండు బిల్లులు హైదరాబాదు శాసనసభ ముందు భూ వేళంలో ప్రవేశపెట్టబడినట్లు ఇ [illegible] నిమ్మకంగా తెలియ వచ్చినది ఉత్తర్వు

పంచవర్ష అభివృద్ధి పథకాన్ని తయారుచేసే సంకల్పం

కరాచీ, జూలై 18: పాకిస్థాన్ ప్రభుత్వంవారు ఒక ప్లానింగ్ బోర్డును స్థాపించారు పాకిస్థాన్ బ్యాంకు గవర్నరు జహిద్ హుసేన్ ఈ సంస్థకు అధ్యక్షుడు. దీనిలో యిద్దరు పథ్యులు వుంటారు

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని ఈసంస్థ సమీక్షించి, దేశములో లభ్యమయ్యే సాధన సంపత్తితో 1954 ఏప్రిలునుంచి రు ఏండ్ల వరకు సాగించదగిన అభివృద్ధి కార్యక్రమమును నిర్వచిస్తారు

ఈసంవత్సరం 1954 అంతంలో తయారవుతుందని పాక్ ప్రభుత్వం అనిస్తున్నది

1948 లో పాకిస్థాన్ ప్రభుత్వం ఒక డెవలప్‌మెంటు బోర్డును స్థాపించింది, ఈసంస్థ కార్యకలాపాలను ఇటీవల ప్రధాని మహమ్మదాలీ ఖండించాడు

అలహాబాద్ విశ్వవిద్యాలయం

అలహాబాద్, జూలై 18 అలహాబాదు యూనివర్సిటీ యూనియన్లలో పథ్యత్వం తప్పనిసరిగా ఉండాలనీ, దానికి భిన్నంగా కాన్సెలర్ (గవర్నర్) కె ఎం మున్షీ చేసిన నిర్ణయం రద్దు కావాలనీ 500 మంది పైగా యూనివర్సిటీ విద్యార్థులు నేడు ఆందోళనకు ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు 7 గురు విద్యార్థులు నేడు నగరంలో నే ఉన్న ప్రధాని నెహ్రూను కలుసుకుని తమ ఇబ్బందులను చెప్పుకున్నారు

విశ్వవిద్యాలయాలు స్వపరిపాలన గల సంస్థలు కనుక తాను జోక్యం కలిగించుకోలేనని, అయితే తాను చేయగలిగిందల్లా చేస్తానని అయన హామీ ఇచ్చారు విద్యార్థులకు ఇబ్బందులు ఉండవన్నారనీ, అయితే శాంతి విరుద్ధంగా ప్రదర్శనలు నిజాబాలు జరపకూడదనీ అయన హెచ్చరించారు. కేవు ఉదయం విద్యార్థుల పథిలో తన అభిప్రాయం తెలియజేస్తానని అన్నారు

విద్యార్థులు శాంతియుతంగా వెళ్లిపోయినారు.

అధికాహారోత్పత్తికి 7 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, జూలై 19 1953-54లో అధిక ఆహారోత్పత్తి పథకాలకు కేంద్ర బడ్జెటు మొత్తం 86 కోట్ల 66 లక్షల రూపాయలలో ఇంతవరకు మంజూరయిన మొత్తం 6 కోట్ల 98 లక్షల రూపాయలు

1953 మే నెలలో భారతదేశం మొదటివిడతగా 418 ఎయిర్ కండిషన్డ్ వర్షము ఎక్కడికైనాసరే అక్కడికి పంపించాలని తీసుకువెళ్ళి తిరిగివాడిని నిర్మించింది

1952 53 లో పాతఢిల్లీలోను, కొత్తఢిల్లీలోను ప్రభుత్వ ఎకరాలపై వసూలయినదాదాపు దాదాపు 85 లక్షల రూపాయలు

భారతదేశంలో మందుకుపనికివచ్చే మొక్కజొన్న వినకట్టే పంటవర్షాలు 2 వేలకు పైగా వున్నాయి

1952 53 ద్వితీయార్థ భాగంలో దొంగతనంగా పనుకు లు చేరవేయ ప్రయత్నించినవారిపై మొత్తం 8 లక్షల 41 వేలరూపాయల జరిమానాలు విధించబడినవి

రాష్ట్రం మొత్తంమీద పంటల పరిస్థితి

మదరాసు జూలై 16 1953 జూలై 15 వ తేదీతో అంతమైన వారం రోజుల్లో:

వర్షపాతం: 1953 జూలై 15 వ తేదీతో అంతమైన వారం రోజుల్లో, పశ్చిమగోదావరిజిల్లాలో వర్షం అసలు లేదు తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, దక్షిణ కన్నడజిల్లాల్లో ఇంచుమించు లేదట్లే-ఉన్నా బహు స్వల్పం దక్షిణఆర్కాటు, కోయంబత్తూరు, రామనాథపురం జిల్లాల్లో స్వల్పవృష్టి ఉత్తర ఆర్కాటు, తిరుచిరపల్లి, మధురై, సలబాదుజిల్లాల్లో ఒకమాదిరి వర్షాలు పడ్డవి ఈ వారంలో రెండోవారంలో తిరునెల్వేలి జిల్లాలో వర్షం అసలులేదు పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, కడప, నెల్లూరు, తిరుచిరపల్లి, మధురై జిల్లాలోను, పుదుక్కోట డివిజన్‌లోను పడ్డ వర్షాలు అంతకు తక్కువ వచ్చినవి గాపు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, కర్నూలు, బళ్లారి చిత్తూరు, సేలం, కోయంబత్తూరు, రామనాథపురం, నీలగిరిజిల్లాలో స్వల్ప వృష్టి ఉత్తర ఆర్కాటు, అనంతపురంజిల్లాలో కొంచెం హెచ్చుగా పడ్డవి దక్షిణకన్నడ, సలబాదు జిల్లాల్లో వర్షాలు బాగా పడ్డవి తిరునెల్వేలి తిరుచిరపల్లి మధురై, తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు, కడప, సలబాదు, నెల్లూరు, కర్నూలు, దక్షిణకన్నడ, శ్రీకాకుళం, బళ్లారి, పశ్చిమగోదావరిజిల్లాల్లో నీటికొరత ఏర్పడినట్లు తెలుస్తున్నది

పైరు: మధురైజిల్లా, పెరియారువలు తాలూకాలో పైర్లు ఎండిపోతున్నట్లు తెలుస్తున్నది

పంటమామూలు వరి అనంతపురం, కృష్ణా, చిత్తూరు, ఉత్తర ఆర్కాటు, కోయంబత్తూరు, నెల్లూరు, మధురై, తిరుచిరపల్లి, రామనాథపురం, దక్షిణ ఆర్కాటు, సలబాదు, బళ్లారి జిల్లాల్లో మామూలు మునిగిన పంట కాలం తక్కువ పంట శ్రీకాకుళం, సలబాదుజిల్లాల్లో మామూలుగానే వుంది. తక్కిన జిల్లాల్లో ఒకమాదిరి పంట

జొన్న: ఉత్తరఆర్కాటు, సేలం, మధురై రామనాథపురం, కోయంబత్తూరు, నెల్లూరు, తిరుచిరపల్లిజిల్లాల్లో మామూలు మునిగిన పంటపాలం తక్కువ పంట బాగానే వచ్చింది.

పప్పు నెల్లూరు, కోయంబత్తూరుల్లో మామూలు మునిగిన పంట పాలం తక్కువ పంట బాగానే వచ్చింది.

రాగి: ఉత్తర ఆర్కాటు, సేలం, చిత్తూరు, తంజావూరు, రామనాథపురం, కోయంబత్తూరు జిల్లాల్లో మామూలు మునిగిన పంటపాలం తక్కువ, పంట బాగానే వచ్చింది

వియ్యం: ఈ పక్షం రోజుల్లో ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ లకుండి మొత్తం 8,506 టన్నుల వియ్యం మద్రాస్రాష్ట్రానికి తరలింపబడినవి

గోధుమ: ఈ పక్షం రోజుల్లో అవడిలోని సెంట్రల్ స్టోరేజీనుండి, 2,534 టన్నుల రాష్ట్రానికి తరలింపబడినవి

పంటల పోటీ

మదరాసు, జూలై 18: రాష్ట్రాలలో పంటపోటీలను పరిశీలించి, ఒక్కొక్కరకం పంటలో ఎక్కువ మేరపంట అందరికంటె హెచ్చుగా పండించే రైతుకు కేంద్రప్రభుత్వం ఎటేటా రూ 5000 విలువగల బహుమానమును, "కృషి పండిట్" బిరుదాన్ని ప్రదానం చేస్తున్

క్రీడారంగం

హాప్ - స్టెప్ - జంప్ పోటీలో కొత్త ప్రపంచ రికార్డు

మద్రాస్ టేబుల్ టెన్నిస్‌లో రాఘవన్ గెలుపు

లండన్, జూలై 19: అమెరికన్ వీరుడు మాక్ మాథర్ (హాప్-స్టెప్ & జంప్) పోలియట్ ప్రతిభ ఎలా వెర్పోవ్ నేడు కొత్త ప్రపంచ రికార్డును స్థాపించాడు. ఇతడు నేడు మాస్కో ఎలిటిక్ చాంపియన్ షిప్ పోటీలో పాత రికార్డుకన్నా ఒక సెంటిమీటర్ (అంగుళంలో 3/8 వంతు) ఎక్కువ దూరగలిగాడు.

ఇక జిల్ ప్రతిభ: డాన్సీల్యా పాత ప్రపంచ రికార్డును (16 22మీటర్లు = 53 అ 2 6/8 అం) హిల్సింక్ ఒలింపిక్ పోటీలలో ఛేదించాడు. వెర్పజోవ్ అప్పుడా పోటీలలో రెండవ స్థానంగా వచ్చాడు.

స్టీలరిలే పోటీలలో కొత్త రికార్డులు

నేటి మాస్కో పోటీలలో మరి రెండు కొత్త ప్రపంచ రికార్డులు కూడా నెలకొల్పబడినవని టాస్ వార్తా సంస్థ తెలుపుతున్నది. అవి స్త్రీల 'రిలే' పరుగు పోటీలలో నెలకొల్పబడ్డవి. 200 మీటర్ల పరుగురిలే (4 × 200) పందెంలో సోవియట్ జట్టు 1 నిమిషం 34 సెకండ్ల కాలంలో పూర్తి చేసి ప్రపంచ రికార్డును స్థాపించింది. అదే స్త్రీల జట్టు 800 మీటర్ల పరుగు రిలే (8 × 800) పోటీలలో 6 ని. 55 సెకండ్లలో పూర్తిచేసి కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇది పాతరికార్డుకన్నా 2 8 సెకండు తక్కువ.

సోవియట్ వ్యాయామదినం

నేడు సోవియట్ యూనియన్ వ్యాయామోత్సవ దినం పండుగలోగా సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీలో వ్యాయామక్రీడలను గురించి వివరిస్తూ, గత రెండు లక్షల సోవియట్ ప్రతినిధులు 170 ప్రపంచ రికార్డులనూ, 2 వేల జాతీయరికార్డులనూ స్థాపించగలిగారనీ, అయితే క్రీడా వ్యాయామక్రీడలను అభివృద్ధి చేయటానికి చేయవలసింది ఎంతో ఉన్నదనీ హెచ్చరించింది. ఫుట్‌బాల్, జలక్రీడలు, టెన్నిస్, వైట్లింగ్ మొదలైన పోటీలలో స్కూలువిద్యార్థుల ప్రాతినిధ్యతను పెంపొందించవలసిన ప్రభుత్వము తగినంత శ్రద్ధ తీసుకోలేదనీ, వ్యాయామసంస్థలూ పభ్యుల లక్షలు కొద్దీ ఉన్నప్పటికీ, స్వయంగా అభివృద్ధి చూపిస్తున్నవారు కొద్దిమందే ఉన్నారనీ, కొన్నిచోట్ల క్రీడారంగాలకు తగిన పరికరాలు ఉండటంలేదనీ వివరించింది.

6 లక్షలమంది వ్యాయామశిక్షణ పొందిన ఉన్న మాస్కో నగరంలో స్టైరింగ్ స్టేడియం ఒకటే, క్రీడా జంక్ స్థలం ఒకటే, 2 తటాకాలు మాత్రమే ఉన్నవని ప్రావ్దా విమర్శిస్తూ, క్రీడా వ్యాయామ వ్యాపారాలలో కమ్యూనిస్టుపార్టీ కంట్రోలు ఎక్కువగా ఉండాలని సూచించింది.

మద్రాస్ టేబుల్ టెన్నిస్

మద్రాస్, జూలై 19 ఇక్కడి విండ్ మిల్స్ అసిస్టెంట్స్ ఎసోసియేషన్ నిర్వహిస్తున్న టేబుల్ టెన్నిస్ పోటీలలో ఈ నెల పాయంత్రం ఎస్ కె రాఘవన్ పురుషుల సింగిల్, మిక్స్‌డ్ పోటీలలో గెలుపు సాధించడం సింగిల్స్‌లో ఐ అర్జునన్ కూడా (21 10, 21-7, 21 18) డబుల్స్‌లో ఎస్ కృష్ణమూర్తితో కలిసి ఎం సుందరం, వి బరసింహన్‌లను ఓడించాడు.

బాస్కెట్‌బాల్ స్పర్శి, వి ల్స్‌లో మిస్టర్ సి కె కె పిళ్లై జి గురుదాస్‌ను ఓడించింది.

ఆగస్టు 9 నుంచి 16 వరకూ పారిస్ స్పోర్ట్స్ క్లబ్ వారు పార్క్ డి సెంట్ మెమోరియల్ హాల్‌లో టేబుల్ టెన్నిస్ పోటీలు జరుపుతున్నారు. వారికి హైదరాబాద్ ప్రతినిధులు పద్మనాభ సాయిదాద్ సుబ్బారావు, అబ్దుల్ అలీ, ఇండియా నంబర్ ఎస్ జయంత్, ఆసియా స్త్రీల చాంపియన్ మిస్ సుశీల్ జాకోబ్ వారా ప్రతినిధులు ఆహ్వానించబడ్డారు.

ఎం యు సి ఫుట్‌బాల్

ప్రస్తుతం యిక్కడ జరుగుతున్న ఎం యు సి ఫుట్‌బాల్ టూర్నమెంటులో ఈ నెల 19 మైసూర్ మస్లిమ్స్ జట్టు ట్రెసిడెన్సీ టూర్నమెంటు సెమీఫైనల్సులోకూడా కచ్చితప్రముఖ మద్రాసుజట్టు గ్రాస్ హోపర్స్‌ను ఓడించి (2 0), క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో మద్రాసు పదిరన్ రైల్వేస్‌తో పోటీ చేయాలి.

మైసూరు మస్లిమ్స్ కిందటి నెలలో జరిగిన జట్టుపోటీ కప్ పోటీలలో గెలిచిన జట్టు. ఇందులో కార్నర్ లు ఎస్ రామయ్య, కాలసుబ్రమణ్యం కారణంగా గెలిచారు.

బొంబాయి బాడ్మింటన్

బొంబాయి, జూలై 19 ఇండియన్ ఇండియా నంబర్ వన్‌గా ఉంటూ, ఇటీవలనే ఇంగ్లండ్ వెళ్లిన ప్రకాశ్ పదుకోణ్ ఇక్కడి బాడ్మింటన్ పోటీలలో పాల్గొనడానికి దిగి ఓడిపోయాడు. ఇతడిని దేవిందర్ మోహన్ సులువుగా ఓడించాడు. ఇతడు ఇండియా ఆల్ యిండియా ఎహోపీయేషన్ వారు నిర్వహిస్తున్న బాడ్మింటన్ పోటీలలో ఇది జరిగింది.

ఇంపీరియల్ క్రికెట్ మహాసభ

లండన్, జూలై 19: ఈ నెల 21 నుంచి ఇక్కడ జరగబోతున్న బ్రిటిష్ సామ్రాజ్య దేశాల క్రికెట్ మహాసభలో భారతప్రతినిధిగా సుందర్ కె పాటీ వ్యవహరిస్తారు. తూర్పు లండన్‌లోని ఇండియన్ జిమ్‌ఖానా కార్యదర్శి

రేడియో

బుధవారం, జూలై 22 వ తేదీ

విజయవాడ

ఉ॥ 6 55 ప్రార్థనగీతం, 7 తెలుగు వా॥, 7-15 ముద్రాసు (వి) వరె, 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 ముద్రాసు (వి) వరె 1-30 ముద్రాసు (ఎ) వరె, 1 40 హిందీలో వా॥, 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు.

సా॥ 5-30 కి. పంకజవీణ: వీణ, 6 10 జానపద ప్రకటనలు, వాతావరణం, 6-15 పంగీతశిక్షణ, 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగున వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 కల్పలతి (వి), 7-45 మందారాసు (వి) వరె, 8 30 జాతీయ కార్యక్రమం (జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగం) (ఢిల్లీనుంచి) రాత్రి 8 45 ముద్రాసు సుబ్బరావు (గాత్రం), 9 ఆంగ్లమున వా॥ 9 15 ముస్లిమ్ ఆలీ ఖాన్ (వి)

మ ద్రా సు (ఎ)

ఉ॥ 6 55 ప్రార్థనగీతం, 7 విజయవాడ సంగీత విద్యాంశులు, 7-15 తమిళ లోన వా॥ 7 30 ఎస్ మోహనీ వీణ, 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు, (తమిళం) 1 మహిళా మండలి (తమిళం) 1-30 గీతమంజరి (వి), 1-40 లో హిందీలో వార్తలు 1 50 గీతమాలిక (వి) 2 తమిళమున వార్తలు 2-10 ముద్రాసు (వి) వరె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, (తమిళం). 4-30 పాశ్చాత్య సంగీతం (వి).

సా॥ 5-30 వి. యస్ శేషాచలమూర్ (గాత్రం) 6 ఆంగ్లమున వార్తా ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-15 వి ఆర్ గజలక్ష్మి 7 పి వీల (వి), 7-15 తమిళమున వార్తలు 7-30జంత్ర సమ్మేళనము 7-45 మహాకవ్వి త్రం (తమిళ ప్రసంగం) 8-30 జాతీయ కార్యక్రమం (జయప్రకాశ్ నారాయణ్ (ఆంగ్ల ప్రసంగం) 8 45 ముద్రాసు (వి) వరె 9 ఆంగ్లమున వార్తలు, 9 15 ఎదారుల వాణి (ఆంగ్ ప్రసంగం) 9 30ముద్రాసు (వి) వరె

మ ద్రా సు (వి)

ఉ॥ 6-55 ముద్రాసు (ఎ) వరె, 7 తెలుగున వార్తలు, 7-15 ఎస్ యస్ సుబ్బలక్ష్మి (వి), 7-30 ముద్రాసు (ఎ) వరె

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు 1 గీతమాలిక (వి) 1 30 ఆంగ్లమున వార్తలు, 1 40 గీతమంజరి (వి), 1 50 తెలుగున వా॥ 2-0 గోటువాద్యము, సితారువిద్యాంసుడు, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు, 4-30 ముద్రాసు (ఎ) వరె,

సా॥ 5 30 ముద్రాసు (ఎ) వరె, 6-45 జి చౌడయ్య వయోలిన్ (వి), 6-30 గ్రామస్థుల కార్యక్రమం, 7-0 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ముద్రాసు (ఎ) వరె, 7 45 కాత్మ పరిపాలనా విషయాలు (ప్రసంగం), 8 0 ఇట్లు కట్టి చూడు (హాస్యరూపకం) పాలకుమ్మి బద్రిరాజు, 8 30 చిదంబరం కె వి లక్ష్మి (గాత్రం), 9-0 ముద్రాసు (ఎ) వరె 9-30 వి ఆర్ గోపాలకృష్ణన్, వీణ, 10-0 గానలహరి (వి),

హైదరాబాదు

ఉ॥ 6-55 ప్రభాత గీతి, 8 ఆంగ్లమున వా॥ 8-15 హిందీలో వా॥ 8-30 ఖుంకాశ్ అహ్మద్, ఖుజ్లీ, 8 45 శంకరరావు, సితార్, 0 9 బిస్మిల్ కాపు జాన్ జాన్, ఖయాల్ ఘూర్రీకోడి

మ॥ 12-30 గీత్ (వి) 12 50 సుజాతీలో వా॥ 1 మూలిక్ సెహ్రాజ్ (వి) 1-10 సంగీతాంజలి (వి) 1-30 గీతాలహరి (వి) 1-50 తెలుగున వార్తలు

సా॥ 5 30 ఆర్‌బిచ్చో పిలల కార్యక్రమం 6 0సంగీతం పుసితార్ 6 10పాటలు ప్రకటనలు 6 15 పంచ్కా తి కార్యక్రమం అభిజ్ఞానశకుంతలం (హిందీ వ్యాఖ్యాన పఠనం) 6 30 ఖుంకాశ్ అహ్మద్ ఖుజ్లీ 6-45 గ్రామసీమ 7 0 తెలుగున వార్తలు 7 15 గ్రామసీమ 7-45 కన్నడమున వార్తలు 8-0 తెలంగాణ ఆదివాసులు (ప్రసంగం) 8-15 శంకరరావు సితార్ 8-30 జాతీయ కార్యక్రమం (జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగం) (ఆంగ్ల) 8-45 గీతావళి ఉపద్రష్ట కృష్ణమూర్తి 9-0 ఆంగ్లమున వార్తలు 9 15 ఉర్దూలో వా॥ 9 30 హిందీ భాషలో హైదరాబాద్ (ఉర్దూ బాణీలో) 10 మిస్ లైక్ పాట్ పాట్ ఖుర్దూలో

కామిరెడ్డి స్థితి ప్రమాదకరం

—(o)—

బల్లారి, జూలై 20 - తేలి కామిరెడ్డిగారి వయస్సు 31 వ సంవత్సరాలు ప్రవేశించినదనీ, ఆయన స్థితి చాలా ఆందోళనకరంగా వున్నదనీ, వెంటనే కర్నూలు నుంచి వారి బంధువులు వచ్చారనీ, వారి ప్రాణాలు కాపాడాలనీ, బల్లారి ఆంధ్రుల తరఫున శ్రీ హెచ్ సిద్ధలింగప్ప ప్రకటిస్తున్నారు ఇవ్వాళ యిక్కడ పూర్తిహర్తాలు జరుపబడింది

జాతీయగీతంపట్ల భక్తి ప్రపత్తులు

ప్రధానమంత్రి నెహ్రూ ప్రబోధం

అలహాబాద్, జూలై 19: ప్రజలు జాతీయగీతంపట్ల భక్తి ప్రపత్తులు ప్రదర్శించడం చాలా అవసరమని ప్రధానామాత్యుడు నెహ్రూ ఇవ్వాళ ఇక్కడి ప్రజలకు బోధించాడు

అన్యదేశాల ప్రజలు తమ తమ జాతీయగీతాలంటే అత్యంత భక్తి ప్రపత్తులు ప్రదర్శిస్తారనీ ఒక్క మన దేశంలోనే అందుకు విరుద్ధంగా జరుగుతూ ఉండడం కోదనీయమనీ ఆయన అన్నాడు. జాతీయగీతం పాడుతున్నప్పుడు ప్రతివారూ నిటారులుగా నిలబడాలిగాని, ఏదో ఒక పాట పాడినట్లు పూండడంగాని, అటూ ఇటూ కదలడంగానీ పనికిరాదన్నాడు

ప్రధానమంత్రి ఇవ్వాళ ఇక్కడి కల తమ అర్థాంగి స్వర్గీయ కమలా నెహ్రూ జ్ఞాపకార్థ ఆస్పత్రి నీ, స్వరాజ్యభవనంలోని పిల్లల చికిత్సా కేంద్రాన్నీ నిర్మించారు. విశ్వవిద్యాలయం, ఆనందభవనం, స్వరాజ్ భవనం కమలా నెహ్రూ ఆస్పత్రి ఆవరణాలలో చాలా మొక్కలను నాటారు.

ట్రేడ్ యూనియన్ కార్యకర్తల అరెస్టు

పిఠాపురం కార్మికులసహాయార్థం డబ్బు వసూలు చేస్తున్నందుకు

హైదరాబాదు, జూలై 19: నలభై మంది పోలీసు అధికారులు నరిసెట్టి పిఠాపురం కార్మికుల సహాయార్థమై డబ్బు వసూలు చేస్తుందిగా యుండియన్ కేంద్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యకర్తలు 8 మందిని ఇవ్వాళ పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు.

హైదరాబాదులో తిరుపతి దేవస్థానంవారి సమాచార కార్యాలయం

తిరుపతి, జూలై 17 : యాత్రికుల సౌకర్యార్థమై తిరుపతి దేవస్థానంవారు ఈ నెల 21 వ తేదీన హైదరాబాదు నగరంలో దేవస్థానం అధ్యర్యాన సమాచారకార్యాలయం ఒకటి నెలకొల్పనున్నారు. హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు ఆ కార్యాలయానికి ప్రారంభోత్సవం జరుపుతారు ఆ కేంద్రానికి కావలసిన సలహాలిచ్చేటందుకు ఆస్థానం పత్యులతో స్థానిక సలహాసంఘం ఏర్పాటు చేయబడింది. (స్వ వి)

అంధ్రప్రజాసోషలిస్టు పార్టీ సమావేశం

వచ్చేనెల విజయవాడలో

విజయవాడ, జూలై 17 ఆంధ్ర రాష్ట్ర ప్రజాసోషలిస్టుపార్టీ ఆగస్టు మొదటివారంలో మద్రాసులో జరుగుతూందని తెలుస్తున్నది. ఈ పథకం వివిధజిల్లా కార్యకర్తపత్యులు, ఆంధ్ర ప్రజాసోషలిస్టు కార్యవర్గపత్యులు, పార్లమెంటు పత్యులు, రాష్ట్ర కార్యవర్గ పత్యులు ఆహ్వానింపబడ్డారనీ, పార్టీని ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను గురించి సర్వజనగగనబడని తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్రంలో మిశ్రమ మంత్రివర్గ యేర్పాటుచేసే విషయంగురించి కూడా ఆ సమావేశంలో చర్చించగలరని తెలుస్తున్నది.

(స్వ వి)

రాయలసీమ వివిధ ప్రాంతాలలో వర్షాభావం

సహాయానికి పలువురు ప్రముఖుల విజ్ఞప్తి

కడప, జూలై 18 ఈ కాలాలలో ఇంతవరకు వ్యవసాయానికి ఉపయోగకరమే కాకుండా కురవకుండు వల్ల విత్తులు చల్లిన పొలాలు ఎండిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారనీ, అహారధాన్యాలధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి కనుక ఇతర ప్రాంతాలనుంచి జొన్నలు దిగుమతి చేయించి చవక దుకాణాలనుఏర్పాటుచేయించమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కాబోయే కొత్తమంత్రివారణసింహం అయ్యగారు హెచ్ శ్రీరాములుగారి ప్రకటన జేస్తున్నారు ఆ ప్రకటనలో ఇంకా ఇలా వున్నది

"సామాన్యంగా జూన్ నెలాఖరుకు ముందుగానే విత్తనాలు చల్లడం పూర్తి అయివుండవలసింది కాని, ఈ యేడు వర్షాలు కురవలేదు. పరుగు వర్షంలోపు రైతులు విత్తు మొన్న టివరకుఎదురుచూచి చూచి, వేరే గత్యంతరం లేక విత్తనాలు చల్లారు. ఇక వారం పదిరోజులలో వర్షాలు కురవనిచో నిజానదరిద్రాలు ఏర్పడుతుంది. గత రెండేండ్లు కూడా వానలు లేవు. ఈ యేడు పరిస్థితులు అలాజరగకుండాలేవు వ్యవసాయ కూలీలకు పనులు లేవు ఆహారధాన్యాధరలు పెరిగిపోతున్నవి"

"ఒకచోట చోట పనులు లేక పోవడం, మరోచోట పెంచు ఆహార ధాన్యాల ధరలు పెరగడంవల్ల ప్రజలకోసుగోలు శక్తి పడిపోయింది ప్రభుత్వం ఈ పరిస్థితులు గమనించి తగుచర్యలు తీసుకొనవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను ఇతర ప్రాంతాలనుంచి జొన్నలు దిగుమతి చేయించి చౌక దుకాణాలు పెట్టించాలి కారం పదిరోజులలో వానలు రానిపక్షంలో కొనుగోలుశక్తిలేనివారికి ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుండాలి"

కర్నూలుజిల్లా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి విజ్ఞప్తి

కర్నూలుజిల్లా పత్రికాండ్రకు, ప్రజాప్రతినిధులకు కర్నూలులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రభుత్వం తగుశ్రద్ధవహించవలసిన అవసరం వివరించుచూ కర్నూలు జిల్లా కాంగ్రెసు ప్రధానకార్యదర్శి కె ఇ మాదన్నగారు యిలా ప్రకటిస్తున్నారు

"గత రెండు యాదుసంవత్సరాలనుంచి ప్రజాప్రతినిధులు, పత్రికాండ్రు, మార్కాపురం, కర్నూలు కొలాలలో వర్షాలుపడనివలంగతి జిల్లాఅధికారులకు తెలుపు కాని పత్రికాండ్రు, ప్రజాప్రతినిధులు తగినంత శ్రద్ధ వహించినట్లు కనిపించదు. కొద్దిగా వానలుకురిసినందున తగుదేం కంటిం, మార్కాపురం కొలాలలో రైతులు యింగారు పెట్టుపట్టు న్నట్లు తెలుస్తున్నది కర్నూలు కొలాలా కృష్ణగిరి పత్రికాండ్రలో విడుదలు తీయడమే వర్షాలు లేకపోవటంవల్ల అక్కడి రైతులకాళలు వర్షజాతితిరం అప్రాంతాలలో పెంటకి గంజి కేంద్రాలు నెలకొల్పి కడుపు నిండారగా కార్యక్రమాలు ప్రారంభించి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను ప్రభుత్వం రైతులకు తక్కువ వడ్డీలతో పిల్లకొలిక ఋణాలిచ్చి పెచ్చు నెల ఒకటవ తేదీన తుంగభద్ర బాధితుల పరిహారసంఘం సమావేశం జరుగనున్నది ఆ సమావేశంలో తెలియజేయవలసిన విలువైన కొలాలా కాంగ్రెసు కార్యకర్తలు తదితరులు ఆయాప్రాంతాలలోని కరువు పరిస్థితులనుగురించి జిల్లాకాంగ్రెస్ కార్యాలయానికి నివేదికలు పంపించాలని కోరుతున్నాను"

కడపజిల్లాఋణవిమోచన సంఘం విజ్ఞప్తి

కడప కొలాలలో వర్షాభావం వల్ల యేర్పడ్డ కరువు పరిస్థితులను విదిలించుటకు సంఘం కడపజిల్లా ఋణవిమోచన సంఘం పత్యులు ఋణవిమోచన కార్యక్రమం సమీపమందు కొత్త విజ్ఞప్తిచేశారు కడప కొలాలలో చాలినన్ని గంజికేంద్రాలు లేవని విపరించి గోపురం, ఎల్లమాయ మొదలైన గ్రామాలలో గంజికేంద్రాలుఏర్పాటు చేయించాలని ఋణవిమోచన కార్యక్రమ సమితివారు కూడా ఆ విజ్ఞప్తిలో అభ్యర్థించారు

రాయదుర్గం కొలాలలో

రాయదుర్గం కొలాలా కాంజారాం పల్లెమజారా ముల్కాపురం మూలగ్రామంలో పేదరైతు కోలేల కూడా అనేకాట్లు పడుతున్నారనీ, కారణం దొరికే పేరు మంజూరుపడ్డ గంజికేంద్రాలు కొలాల పత్యులు గడుపుకున్నారనీ ప్రభుత్వం వెంటనే తగు తర్యతీసుకొని పరిపాలనా రైతు సంఘ కార్యదర్శి విప్పనిగారు విజ్ఞప్తి చేస్తున్నారు

వినుకొండ కొలాలలో

గుంటూరుజిల్లా వినుకొండ కొలాలలో వర్షాభావంవల్ల తీ అరిలో చేసిన పైరుకూడా ఎండిపోతున్నదని వినుకొండ కొలాలా కాంగ్రెసుసంఘం అధ్యక్షుడు బండా సుబ్బారావుగారు ప్రకటిస్తున్నారు ఈ కొలాలలో పర్యటించి నిజ పరిస్థితులను తెలుసుకొని తగు సహాయ కార్యక్రమాలు అమలు జరపమని అయన జిల్లా కలెక్టరుకు విజ్ఞప్తి చేస్తున్నారు

తిర్నూలు కడప కాల్వకు నీరు

కడప, జూలై 20 కర్నూలు కడప కాల్వకు నీరు వదలబడినట్లు, అయకట్టుక్రింద రైతులు వ్యవసాయపనులు ప్రారంభించినట్లు యిక్కడి అధికారులు తెలియజేశారు

(పి టి ఐ)

వరంగలు మున్సిపల్ ఉప ఎన్నిక

పట్టణకాంగ్రెస్ బలపర్చిన మల్లికార్జున్ గెలుపు

వరంగలు, జూలై 20 9 వ వార్డుకు జరిగిన మునిసిపల్ ఉపఎన్నికలలోకనగర కాంగ్రెసు బలపరచిన మల్లికార్జున్ గారు ఎన్నికైనారు ఆయనకు 620 వోట్లు వచ్చాయి కాంగ్రెసువారిలో ఒకరకం బలపరిచిన మాజీకౌన్సిలరు రావుగారున్ను, స్వతంత్ర అభ్యర్థి సింగారంగారున్ను ఓడిపోయారు సుత్తం వోటరెవోట్లు 1188 మజారిటీకి 402 వోట్లు, సింగారంగారికి 146 వోట్లు వచ్చాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరిపించుటకు ఎన్నికల ప్రాంతంలో పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు అన్ని ఏర్పాట్లూ చక్కగా చేశారు

మొదటిదశలోని శిద్దేశ్వర నిర్మాణం

రాయలసీమ అభివృద్ధి బోర్డు తీర్మానం

కడప, జూలై 19 రాయలసీమ అభివృద్ధి సంఘం ఇవ్వాళ కడప జిల్లా మంత్రి శ్రీ ఎస్ రంగారెడ్డి గారి అధ్యక్షతన సమావేశమై శ్రీశైల్యం ప్రాజక్టును భోగ్యాలమీద శిథిలమవ్వకుండా రెండుదశలలో గాకుండా మొదటి దశలోనే నిర్మించాలని కోరుతూ తీర్మానించింది.

"గండికోట ప్రాజక్టు, పైనాపల్ కాల్వల నిర్మాణమును తూర్పు ప్రాధాన్యం ఇచ్చి సంవత్సర వ్రణాలకలో చేర్చాలని కోరుతూ" మరొక తీర్మానంకూడా చేశారు.

సమావేశమునకు హాజరైనవారిలో శ్రీ ఎస్ శంకరరెడ్డి, కె. పంచయ్య, కల్లూరు సుబ్బారావు, హెచ్ నీలకంఠరెడ్డి, వి వి సుబ్బారెడ్డి శ్రీ వెంకటరెడ్డి శ్రీ మహాలక్ష్మీశ్వరప్ప శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లు వున్నారు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గం

మద్రాసు, జూలై 19: నెల్లూరుజిల్లా రైతు సంఘ కార్యవర్గం ఆగస్టు 4 వేదీ సాయంత్రం 5 గంటలకు నెల్లూరులో జరుగుతుందని శ్రీ వి శంకరయ్య యం యల్ ఏ ప్రకటిస్తున్నారు.

వనమహోత్సవం

మద్రాసు, జూలై 18: మద్రాసు కలెక్టరుగారి అధ్యక్షతన ఈ నెల 14 వ జరిగిన మద్రాసు సిటీ ట్రీప్లాంటింగ్ సబ్‌కమిటీ సమావేశంలో మద్రాసు సిటీలో తగినంతమంది అరణ్యాలు కలిగియున్న నివాసగృహాలకు ఉపయోగకరమైన ఫలవృక్షాలుగలిగిన మొక్కలు పంపకం చెయ్యటానికి తీర్మానింపబడింది. ఈ పని గిల్డు ఆఫ్ సర్వీస్ యొక్క గ్రోమోర్ ఫుడ్ కమిటీ ద్వారాను, వ్యవసాయశాఖ ద్వారాను మద్రాసు కార్పొరేషన్ ద్వారాను జరుపబడుతుంది ఈ గింజలు మొక్కలు కార్పొరేషన్ స్కూళ్ళలోకూడా దొరుకుతవి.

ఖైదీల విడుదల

మదురై, జూలై 19 రాష్ట్రంలోని జైళ్లలో శిక్షలను అనుభవిస్తున్నకొన్ని తరగతుల ఖయిదీలను శిక్షాకాలం పూర్తికాకముందే జూలై 20 వేదీన విడుదలచేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది

ఆ తేదీన తుదిండి తరగతుల ఖయిదీలను విడుదల చేస్తారు (1) 3 నెలలకు పైన 8 నెలలకు లోపు శిక్ష విధించబడి జూలై 20 నాటికి 15 రోజుల శిక్ష అనుభవించవలసినవారు (2) 8 నెలలకుమించి 6 నెలలకులోపు శిక్ష విధించబడి 30 రోజులశిక్ష అనుభవించవలసి వున్నవారు (3) 6 నెలలకుమించి పంచత్సరంలోపు శిక్ష విధించబడి జూలై 20 నేదీకి 2 నెలలశిక్ష అనుభవించవలసినవారు (4) 1 పంచత్సరమునకు మించి 2 పంచత్సరములలోపు శిక్ష విధించబడి 6 నెలల శిక్ష అనుభవించవలసి వున్నవారు (5) 2 పంచత్సరములకుపైన శిక్ష విధించబడి జూలై 20 నాటికి 6 నెలల శిక్ష అనుభవించవలసి వున్నవారిని విడుదల చేస్తారు

రెండు నెలలలోపు శిక్ష విధించినవారిని విడుదల చేయరు శిక్ష అనుభవించవలసిన కాలం తెక్కల చేయుటలో ఖయిదీకి కాలంకన్న రెమిషన్లు మా కలెక్టరుగారికి తీసుకుంటారు.

బల్లారి ఆంధ్రసత్యాగ్రహుల విడుదల

మరో నెలరోజులపాటు 144 సెక్షన్ పొడిగింపు

బల్లారి, జూలై 19 బల్లారిని ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలెనని సత్యాగ్రహం చేసి శిక్షవిధింపబడిన 25 మంది సత్యాగ్రహులను, వారి శిక్షాకాలం పూర్తికాకముందే నిన్న జైలునుండి విడుదలచేశారు మద్రాసు ప్రభుత్వం పంపిన ఉత్తర్వులపైనే వీరివిడుదల జరిగింది

బల్లారిపట్టణంలో, పురగింపులు ప్రదర్శనలు, నిషేధింగ్ ఆర్డరులను నిషేధిస్తూ 144 సెక్షన్ మళ్లీ యివ్వాళ నుంచి ఒక నెలలోపలపాటు పొడిగింపబడింది. (స్వ వి)

బల్లారి ఆంధ్రోద్యమం

కర్నూలుజిల్లా యువకులకు విజ్ఞప్తి

కోయిలకుంట్ల, జూలై 16 బల్లారి సమస్యపై వ్యాయం కోర్టులకు గాను దీక్షవహించిన తేలి కామిరెడ్డిగారి ప్రాణరక్షణకు, వారిదీక్ష విజయవంతం కావడానికి కర్నూలుజిల్లా యువకులు పడుకోటలాలి యింకుకుగాను వారు కోయిలకుంట్లలో రేపు నెల 24 వ జరుగు సభా వేదికలో పాల్గొని కార్యక్రమం నిర్వహించాలనీ, వి వెంకటకృష్ణయ్య, వి రామదాసు జి ఎస్ ఆర్ వేణుగోపాల్, యస్ పుల్లయ్యగార్లు విజ్ఞప్తి చేస్తున్నారు

"బల్లారిలో జనసాక్ష్య సేకరణ జరగాలి"

యస్ ఉప్పలపాటు, జూలై 17 ఆంధ్రులఎడ నెహ్రూగారికరిని విమర్శిస్తూ బల్లారి, పెనుగొండ, రూపనగుడి ప్రాంతాలు ఆంధ్రప్రాంతాలనీ, వి లక్ష్మీనారాయణ శెట్టిగారు ప్రకటిస్తున్నారు

కాంగ్రెసు నిపేదకుడు శ్రీ సిద్ధప్ప మిత్రా నివేదికను పెంట నేలపాటించడం చట్టవిరుద్ధమైన పర్యలద్వారా చిత్రాలలో తమకులుబరిగిన ఆందోళనను నడిపించి బారిని కృప్తిపరచడం, చట్టబద్ధంగా, న్యాయమార్గాలద్వారా, అహింసాయుతంగా ఆందోళన చేస్తున్న బల్లారిఆంధ్రులపై పోలీసులను పురిగొల్పి అత్యాచారాలు జరిపించడం కాంగ్రెసువియయంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని చాటిన నెహ్రూగారు తగదనీ, వివాదగ్రస్త ప్రాంతాలలో జనాభాలెక్కల సేకరణ జరుగకూడదని ప్రకటించిన మద్రాసు ప్రభుత్వం బల్లారివిడదీయడం కుట్రగా కన్పిస్తున్నదనీ, పెద్దలోపలగా నిరాకారదీక్షవహిస్తూ కృషిచేయిస్తున్న కామిరెడ్డిగారి ప్రాణాలు కాపాడటం ప్రభుత్వంధర్మమనీ, మిగ్రా నివేదికలో నే పైవిపైటుకన్నా కాలం వున్నదనీ, బల్లారిప్రజల అభిప్రాయం రీంచి యిప్పటికైనా పైవిపైటు పెట్టాలనీ బారీప్రకటనలో విజ్ఞప్తి చేస్తున్నారు

"ఆంధ్ర మంత్రులు రాజీనామా చేయాలి"

ఆంధ్రులయెడల నెహ్రూ వక్రీస్తున్న పక్షపాతవైఖరిని విమర్శిస్తూ, త్వరలో సరిహద్దునిర్ణయాక సంఘం ద్వారా బళ్లారిసమస్యను పరిష్కరించకలమని నెహ్రూగారు ప్రకటించే వంతకంటే కర్నూలు జిల్లాలో నిరుద్యోగ 800 మంది యువకులు ఆమరణదీక్ష పూనగలరనీ ఆంధ్రులకుశ్యాయం కలుగకపోతే, ఆంధ్రమంత్రులు రాజీనామా చేయాలనీ జిల్లా కృషికర్ పార్టీ కార్యదర్శి యం వెంకటయ్యగారు ప్రకటిస్తున్నారు.

ముత్యాలపాడులో అగ్నిప్రమాదం

ఏడు పూరిండ్లు, పశువులు దహనం

విజయవాడ, జూలై 18 నిన్నరాత్రి యిక్కడకు సమీపంలోనున్న ముత్యాలంపాడులో అగ్నిప్రమాదం సంభవించి 7 పూరిండ్లు, తగలబడిపోయినవి వాటాలు రు 9000 ల ఆస్తి నష్టమైంది. మూడు గేదెలు, మూడు దూడలు మంటలలో కాలిపోయినవి

విజయవాడ అగ్నిమాపకశాఖవారు సకాలానికి శ్రీ టి యం కృష్ణారెడ్డి గారి వాయకత్వాన చిల్లి మంటలను అర్పివేశారు. (స్వ వి)

అనకాపల్లిలో అగ్నిప్రమాదం

అనకాపల్లి, జూలై 17: నిన్న రాత్రి గొల్లవీధిలో ప్రమాదవశాత్తు రెండలయిళ్లు కాలిపోయినవి

పోతుమర్రు గ్రామంలో కలరా తగ్గుముఖం

కైకలూరు, జూలై 18 ఈ కాలాలా పోతుమర్రు గ్రామంలో ప్రబలిన కలరావ్యాధి అరోగ్యాధికారుల కృషి వలనకలా అదుపులోకి వచ్చింది.

టంగ్టాన్ దీవినుంచి కొమింటా

మదరాసు ధరలు

మదరాసు, జూలై 20:

బంగారం-బంగి నిటిమధ్యాహ్నం 3 గంటకు సవరణ 1-8 ఎడ్వర్టుబోస్టు నేల్పుటాప్సుతో సహా రు. 58-4-0
పెటాబంగారు తులం రు. 88-4-0
మూడ బంగారు రు 86 0-0
నీలుబెండి తులం100 కి రెడి 156 0-0
చిల్లర ధర రు. 1-9-6

పేరుకనగ:

(581 పౌ 1-8 ఎక్సుబోస్టా గిడ్డంగులు మెసిస్- నేల్పుటాప్సుతో సహా "వక్కా" రు. 242 245
పేరుకనగనూలె ఎక్సుబెల్లర్ విలా 8% (500పా) రెడి చిల్లరధర రు. 488-490
మెంకాయనూలె (97½ పౌనులు Kg) అంబుపూర్కు రు 88-0-9
ఎం ఎక్ బ్రాండ్ పక్కా 88-0-9
ఎలిపెస్టు " రు. 83-8-9
పెలం లోటస్ స్పాక్ బ్రాండ్ 87½ పా 85-0-9

అ మూ తం

590 పౌనులు గల కాటన ఒకటికి తిరుగుతున్నారు రు. 385-0-0

మం చ దా ర

పూరీ పూమర్లకోట కాస్పూరు | రు. 89 8 9, 90 8-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

—(పట్లయిదాడు గుర్రా బుక్కయ్యగారి వెంకటేశం)

హైద్రాబాద్, జూలై 20:

బంగారం రు. 1-8	87-1-0
వెండి 100 రు.	152-9-0
పసుపుపల్లా	76-94-0-0
పెసలు	68-0-0 68-0-0
కందులు	44-0-0-46 9-0
మినుములు	65-70
అలసెలు	58-58 8-0
ఉలవలు	84 8 0-85
కందిపప్పు పెద్దది	60-61
కందిపప్పు చిన్నది	58-58 8 0
పెసరపప్పు	95-96
మినప పప్పు	100-0-0
పేరుకనగపప్పు	114 4-0-114 8-0
అనుపాలు	61-0-0 61-10-0
చింతకుంపు	90-0-0-99-0-0
మిర్చి	189-0-0-215-0-0
పసుపులు	52-8-0-56-0-0
ధనియాలు	10-8-0-11-8-0
జీలకర్ర	11-11-4-0
ఉల్లిగడ్డలు	26-8-0-28-0-0
మిర్యాలు	100-120

తాడేపల్లిగూడెంలో ధాన్యం ధరలు

తాడేపల్లిగూడెం, జూలై 19 తాడేపల్లిగూడెంలో ఈరోజు ధాన్యం ధరలు ఈ విధంగా ఉన్నవి.

ఎ సు ము తి:

బియ్యం: (రెండు ఇంకీరియల్ మణుగుల బస్తా)

అక్కుల్లు	46-8 0
Kరికెలు	రూ 45-0-0
కనకపుట్టుకలు	రూ 47-8-0
పంచపన్నం	రూ 60-0-0

ఉప్పుడు బియ్యం:

అక్కుల్లు	44 0 0
Kరికెలు	రూ 48-0 0
కృష్ణ కొటుకలు	రూ 46-0-0

వి వి ధ ధా న్యం : (రెండు ఇంకీరియల్ మణుగుల బస్తా)

Kరికెలు	38-0 0
అక్కుల్లు	39-8-0
కృష్ణ కొటుకలు	39 8-0

బి య్యం:

Kరికెలు	48-0-0
అక్కుల్లు	45 0 0
కృష్ణ కొటుకలు	47-0-0

దీక్షితాదిన రైతులు విరివిగా ఖరీదు చేయుటలేదు. ఈ వారం మద్రాసు గిరాకీ చాలాతగ్గింది ఇప్పటివర్తకులు తమవద్దనున్న సరుకు విడుదలచేసుకోవలెనని ఆదుర్దాపడుచున్నారు

బొంబాయి మార్కెట్

బొంబాయి, జూలై 20 ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి.

వెండి(100 తు)	154-0-0
బంగారం (1 తు)	87-8-0
పాదరిక్	87-8-0
కలకత్తా ధరలు :	158 1-0

87-4-0, 88 0-0.

రామవరం పంటకాల్వలో శవం

కైకలూరు, జూలై 18 ఈరోజు కాకినాడపట్నం గ్రామసమీప మందలి రామవరం పంటకాల్వలో మొన్న ఒక స్త్రీశవం కన్పించింది శవమును కాకలూరు గవర్నమెంటు ఆస్పత్రికి తీసుకొనివచ్చి పరీక్ష చేశారు. ఆశవము సుమారుజ్ఞాపకమునకు వెచ్చినదని తెలుస్తున్నది పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



Edited Printed & Published by
6 Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras.

అనంతపురం తాలూకాలో క్షామం

గత పదిదాదికంటే దారుణంగా వున్నదని విజ్ఞప్తి

అనంతపురం, జూలై 17 జిల్లాబర్య తెలుగువిద్యార్థి కమిటీ సభ్యులు విగోపాలకృష్ణగారిలా ప్రకటిస్తున్నారు "ఈ తాలూకాలో గత సంవత్సరాలుగా పరిస్థితులు చేర్పడినవి భావులలోను, చెరువులలోను తుక్కనీరు లేదు వర్షాలలోనం రైతులు ఎదురు చూస్తున్నారు. బావిలో తోడు పశు గ్రాసం కరువైనది ఎంత లోతు చేయించినా భావులలో నీరు పూరకం లేదు. కరువు కమిషనరుగారు వచ్చి యేమి నిర్ణయించారో గాని కలెక్టరు వద్దకు భావనపర్యులు లక్ష్మీనారాయణ రెడ్డిగారు వెళ్లి అడుగగా గంజిపోంచాలు తూసి పేపాలనీ, పన్నులు వసూళ్లు కాలుదాపయ్యామని చెప్పారు మంత్రులు, బోర్డు సభ్యులు స్వయంగా పర్యటించి యథార్థం తెలుసుకోవాలి పెద్దఎత్తున క్షామనివారణ కార్యక్రమాలు మొదలెట్టాలి "

తిరుమల నిత్యార్చన - దావా

అర్చకునికి వ్యతిరేకంగా తీర్పు

తిరుపతి, జూలై 16 : శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అర్చకం మీరాశిదాసు, శ్రీమాన్ వెంకటపతి దీక్షితులుగారు, నిత్యార్చనకు, తనకు జీతం క్రింద చలసికడబ్బు యిస్తించవలసిందిగా కోరుతూ దేవస్థానం ధర్మకర్తలపై తిరుపతి క్రిస్టినపల్ జిల్లా మునసబ్ కోర్టులో కేసు వేశారు రెండు దావాలను, మున్సిఫ్ గారు కొట్టివేసి, ప్రతివాదులకు ఖర్చులు యిప్పుకోవలసిందిగా తీర్పు చెప్పారు

వాది వెంకటపతి దీక్షితులుగారు తిరుమల తిరుపతి దేవస్థానం, ఏకైక ధర్మపుర తిరుమల దేవాలయంలో నిత్యార్చన చేసినందుకు, దేవస్థానం డబ్బు నుంచి నెల 1 కి 4-0 చొ॥ ప్రతి ఒక్క నిత్యార్చనకు తనకు జీతం క్రింద దావాలో, ఆడబ్బు లెక్కకట్టి, తన ఉద్యోగకాలానికి ఎంతవస్తుందో అంతా యిప్పించాలని దావాపిటీషను వేశారు కోరారు.

అర్చకులకు నిత్యార్చన జీతాలంటూ యేమీ లేదనీ, అర్చకులు అదనంగా చెప్పేపని యేమీలేదనీ, దక్షిణాది దేవాలయాలలో మామిరి గాక యిక్కడి అర్చకులు ఒక్కటి జరుగుతుందనీ, దేవస్థానంతరఫున (ప్రతివాదులు) వాదించబడింది.

జిల్లా మున్సబుగారు తీర్పులో పూజ, అర్చకులదైనందిన కార్యక్రమంలో భాగమేనని, పూజచేసినందుకు వారికి మిరాశీలు యివ్వబడినవని, అర్చకులే జాబితా పూజేగాని, ఆర్తిత్వర్చనగాని, నైవేద్యంగానదని చెప్పారు. దక్షిణాది దేవాలయాల్లోమామిరి ఎందరు భక్తులు పత్తే అందరితరఫున అన్నికార్యాయములు అర్చనచేయడం వెంకటేశ్వరస్వామి ఆలయంలో లేదన్న ప్రతివాదులవాదాన్ని మున్సిఫుగారు అంగీకరించారు. అర్చక, అర్చకులు నిత్యకార్యక్రమం లోభాగమే కనుక, వారికి జీతాలివ్వవలసిన అవసరం కన్పించుటలేదనీ, దావా కొట్టివేశారు

తిరుపతిలో మాతా శిశు సంరక్షణ కేంద్రం

తిరుపతి, జూలై 16 పురపాలక సంఘంవారు యీ దినం పరూపేశపైనారు ప్రారంభంలో దా ముఖ్యమంత్రి కి పంపారు ప్రకటించారు.

ఒక మాతా శిశుసంరక్షణకేంద్రం నెలకొల్పేందుకు భవనం నిర్మించే నిమిత్తం స్థలం నిర్ణయించాలని యిదివరలో కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని కోడ అభివృద్ధికి ప్రాముఖ్య నిచ్చాలన్న విషయం దృష్టిలో పెట్టుకుని, ఆ నిర్ణయాన్ని పునఃపరిశీలించవలసినదిగా కోరుతూ కలెక్టరుగారికి లేఖను పంపాలనం అవసరం లేదనీ, యిది పరిశీలనలో ఉన్నదనీ స్థలం కేంద్రస్థానంలో పేదలందనీ తెలియజేయాలని తీర్మానించారు.

న్యాయస్థానాల నిర్ణయం ద్వారా అదనపుఖర్చు భరించవలసిన స్థితి అందుకు సిద్ధమేనని ప్రభుత్వానికి కౌన్సిల్ తెలియపరచినది పురావస్తుశాఖ మాపరిం పెంటెంటుకోరికపై పరిశీలించి తీర్మం పరిపరాల్లోగల పురాతన శిలా విగ్రహాలు పేరుకొని మంద్రగిరిలోని రాజాగారి మహలులో నెలకొల్పబోవు మ్యూజియంలో ఉంచాలని నిర్ణయించారు (స్వ వి)

దేవాలయ ధర్మకర్తలుగా హరిజనుల నియామకం

తిరుపతి, జూలై 17: తిరుపతి దేవస్థాన పాలకవర్గంలో గత ఎనిమిది సంవత్సరాలనుంచి హరిజనులకు సభ్యత్వం ఇవ్వబడుతున్నది దేవస్థానం ఉద్యోగాలలోకూడా హరిజనులు నియమించబడుతున్నారు.

గమనిక

ఈనెల 14 వ తేదీ ఆంధ్రపత్రిక వారపోలీ రాత్రివార్తలు పేర్కొన్న వెలగచేయు గ్రామమునకు సంబంధించిన వార్తలలో 'ఈ పత్రికా' అని ప్రచురించబడినది వారి పూర్తి పేరు 'పరుగుల సత్యనారాయణ' గారు అని పాఠకులు గమనించగోరెదము.

రొంపేరు భూములకు నీటి సప్లయి

చీఫ్ ఇంజినీరుకు శ్రీ ప్రకాశకోటయ్యగారి విజ్ఞప్తి

మద్రాసు, జూలై 19: మద్రాసు ఇరిగేషను చీఫ్ ఇంజినీరు శ్రీ యల్ వెంకట కృష్ణయ్యగారి వారిని మొన్న సాయంకాలం శ్రీ ప్రకాశకోటయ్యగారు కలిసికొని, రొంపేరు ఔటరు పైపుల ద్వారా భూములకు నీళ్ళు మరి కాలవనుంచి వంటనీరు సరఫరా చేయుటకు చర్యలు తీసికోవాలని విజ్ఞప్తి చేశారు పార్టీ నెయిలోనుంచి వంటనీరు ద్వారా తోటపారి పాలెం, గవరపారిపాలెం భూములకు వంటనీరు సరఫరా చేయుం ప్రణాళికను అమలుపరచాలని కూడా విన్నవించారు

ఈనెల 26, 27 తేదీలలో కాకినాడ, చీరాల ప్రాంతాలను సందర్శించి, రొంపేరు, తోటపారిపాలెం భూములకు వంటనీరు సరఫరా చేయుగల వసతిని పరిశీలించగలనని, రైతులా సందర్శనలో తనను కలిసి కోవచ్చునని ఇంజినీరు శ్రీ కృష్ణయ్యగారు తెలియచేసినట్లు తెలుస్తుంది

పశువుల అంటువ్యాధులు

మదరాసు, జూలై 17 1958 సం॥ మే నెలలో, రాష్ట్రంలో పశువులకు అంటువ్యాధులు పోకడం, మరణాలు హెచ్చినవి: ఈ నెలలో మొత్తం 248 ప్రదేశాల్లో అంటువ్యాధులు చెలరేగడం, 954 పశువులు మరణించడం జరిగింది. అంతకు క్రితంనెలలో 199 చోట్ల అంటువ్యాధులు చెలరేగడం 960 పశువులు మరణించడం జరిగింది.

మశూరవ్యాధి:-ఈనెలలో 40 ప్రదేశాలలో ఈవ్యాధి చెలరేగడం, 207 పశువులు మరణించడం జరిగింది అంతకుక్రితం నెలలో 40 ప్రదేశాల్లో ఈవ్యాధి చెలరేగడం 215 పశువులు మరణించడం జరిగింది విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, దక్షిణకన్నడ, కడప, కర్నూలు అనంతపురం జిల్లాల్లో ఈవ్యాధి చెలరేగింది.

రక్తప్రాణ సంబంధమైన వ్యాధులు ఈవ్యాధి పోకడం మరణాల సంఖ్య రెండింటిలోనూ హెచ్చుదలవుంది ఈ నెలలో 71 ప్రాంతాలలో ఈవ్యాధి చెలరేగడం, 861 పశువులు మరణించడం జరిగింది. అంతకుక్రితం నెలలో ఈవ్యాధి 47 ప్రాంతాల్లో పోకడం, 809 పశువులు మరణించడం జరిగింది తంజావూరుజిల్లాలో ఈవ్యాధి ఉధృతంగా వుండినది

"బ్లాక్ క్వార్టర్"- యీ వ్యాధి పోకడు, మరణాల విషయంలోకూడా హెచ్చుదల కన్పిస్తున్నది 90 ప్రదేశాలలో ఈవ్యాధి చెలరేగడం 289 పశువులు మరణించడం జరిగింది అంతకుక్రితంనెలలో 60 చోట్ల వ్యాధి చెలరేగడం, 267 పశువులు మరణించడం జరిగింది తంజావూరు, సేలంజిల్లాలలో ఈవ్యాధి ఉధృతంగా ఉండినది

పొరుడివ్యాధి:-ఈవ్యాధి పోకడు, మరణాలు, రెండూ ఈనెలలో తగ్గినవి ఈనెలలో 14 చోట్ల ఈవ్యాధి చెలరేగడం 106 పశువులు మరణించడం జరిగింది అంతకు క్రితంనెలలో 28 చోట్ల చెలరేగడం 168 పశువులు మరణించడం జరిగింది ఈవ్యాధి జిల్లాలో అంత ఉధృతంగాలేదు

గాలికుంటు:- ఈనెలలో 26 చోట్ల ఈవ్యాధి చెలరేగడం, 11 పశువులు మరణించడం జరిగింది అంతకుక్రితం నెలలో 24 చోట్ల ఈవ్యాధి చెలరేగడం ఒకటవుపు మరణించడం జరిగింది

ఈనెలలో రాష్ట్రం మొత్తంమీద వివిధ రకాల అంటువ్యాధుల నుండి 78,411 పశువులు రక్షింపబడినవి

మద్రాసు ప్రభుత్వం వారీప్రకటన చేస్తున్నారు చాలి, తుంగలి, జాలరి కుమ్మరి-కులాలవారి పిల్లలకు-వారి తల్లిదండ్రులు లేదా పోషకులు, వారి వృత్తులను అనుసరిస్తూ, గ్రామాల్లో విద్య నేర్చేవారైతే ప్రాథమికపాఠశాలల్లోను సెకండరీ పాఠశాలలో 8-వ ఫారం (తొమ్మిదవ) వరకున్నూ, పూర్తిగా ఉచితాలు లేకుండాచేస్తూ ఇటీవల ఉత్తరువులు జారీచేయబడినవి పై కులాల వారొకవేళ పట్టణప్రాంతాల్లో నివసిస్తున్నవారైతే, వారిపిల్లలకు లేదా వారిపై ఆధారపడివున్న వారికి సగం జీతం మినహాయింపు మాత్రం ఉంటుంది

పైన తెలిపిన రీతిగా పూర్తిజీతాల మినహాయింపుకు అర్హులకాని తిరుగువెళ్ళలి, మరుగర్లు, రామనాథపురం జిల్లాలలోని పరవర్ కులాలకు చెందిన వారి పిల్లలకు 'కన్వర్షన్ సర్టిఫికెట్టులో', అవసరంలేకుండా సగంజీతం మినహాయింపు ఇవ్వాలని కూడా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది అయితే జీతాల మినహాయింపు కోసం మద్రాసు ఎక్సుచేంజిలో రూల్సు, 93 వ నిబంధన ననుసరించి పూర్తి సర్టిఫికెట్టు మాత్రం అవసరం

బస్సుక్రింద పడిన యువకుని మృతి

అనకాపల్లి, జూలై 18: మొన్న అనకాపల్లి ప్రకాశంరోడ్డుపక్క గన్నవరపు సూర్యనారాయణ అను 14 ఏళ్ల కుర్రవాడు బస్సుదిగుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి బస్సుక్రిందపడి మరణించాడు శివపరీక్షగారి ప్రమాద వశాత్తు మరణం తిరిగి మృతుడి తరఫున బంధువులు

నూతన హైస్కూళ్ల ప్రారంభోత్సవం

రాయవరం, నక్కపల్లి గ్రామాలలో

యలమంచిలి, జూలై 16: విశాఖపట్నం జిల్లా యలమంచిలి తాలూకా రాయవరం, నక్కపల్లి గ్రామాలలోని మాధ్యమిక పాఠశాలలు పూర్తిస్థాయి పాఠశాలలుగా మార్చబడినవి జిల్లాపరిషత్తుఅధ్యక్షులు గొర్రిపాటి బుచ్చి అప్పారావుగారు నిన్న, యువజన ఆరోగ్యశాఖ ప్రారంభోత్సవం చేశారు విద్యాశాఖాధికారి పర్యవేక్షణాయణ కమ్మాయిక్, గడ్డం సభ్యాసిరావు, తదితర ప్రముఖులు పాలుగొనియున్నారు హైస్కూలు కమిటీ తరఫున అధ్యక్షులకు సమర్పణ పత్రం సమర్పించారు గెడ్డం సభ్యాసిరావుగారు సభాధ్యక్షత వహించారు అధ్యక్షులు ప్రసంగిస్తూ శ్రీ అప్పారావుగారు యీ విషయంలో చేసిన కృషిని వివరించారు. కర్రి పర్వతారాయణమూర్తి, పెనుమర్తి వెంకటరాజుగార్లు భవనదాన్యాలకు విశాఖలివ్వాల్సినదిగా విజ్ఞప్తిచేశారు శ్రీ రామమూర్తి కృతజ్ఞతాభివందనం చేశారు.

మరుసాడు 16 వ తేదీ నక్కపల్లిలోని స్కూలుకు ప్రారంభోత్సవం చేశారు. రెవిన్యూ డివిజనల్ అధికారి వి వి అయ్యంగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది కమిటీ అధ్యక్షులు మైలపరపు భట్ల జోగారావుగారు విందు చేశారు (స్వ వి)

సత్యనారాయణపురం మున్సిపల్ హైస్కూలు

స్థల సౌకర్యం కల్పించడానికి విజయవాడకౌన్సిల్ నిర్ణయం

విజయవాడ, జూలై 17 సత్యనారాయణపురం మున్సిపల్ హైస్కూలుకు ప్రక్కగానున్న యకరం 18 సెంట స్థలాన్ని పాఠశాల విస్తరణ కు 85000 లకు కొనుటకు మొన్న కౌన్సిల్ సభ పతిరావుగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించబడింది. ఉన్నతి విద్యపై పురపాలక సంఘం ఖర్చును తగ్గించి, ఆ సొమ్ముతో యితర ప్రజోపయోగకర కార్యక్రమాన్ని నిర్వహించాలని పాలక గణపతిరావు తదితర సభ్యులు సూచించారు.

1958 సంవత్సరం ఏప్రిలునుండి ఆరోగ్యశాఖ కార్మికులకు నెలకు రు 8 లు చొప్పున యింటి అద్దె అలవెన్సు యివ్వాలని కౌన్సిలువారు తీర్మానించారు. పట్టణంలోని ప్రజలకు రేషను దొడ్డులు యిప్పించాలని, కౌన్సిలులో బియ్యం 4 పౌన్సులనుండి 12 పౌన్సులకు పెంచాలని కృష్ణాజిల్లా నుండి బియ్యం ఎగుమతులు నిలుపుదల చెయ్యాలని, కౌన్సిలులో బియ్యం ధరను 7 అణాలకు తగ్గించాలని గూడు మరొక తీర్మానం చేయబడింది పురపాలక సంఘంవారు నిర్మించదలచు పన్ను పురమందిరానికి సంబంధించిన ప్లానులు తిరస్కరణలను ఆమోదించారు (స్వ వి)

సత్తెనపల్లి తాలూకాలో ప్రజాప్రతినిధుల పర్యటన

సత్తెనపల్లి, జూలై 14 ఈ తాలూకాలో యీ నెల 7 నుంచి 11 వరకు నియోజకవర్గ శాసనసభ్యులు వావిలాల గోపాలకృష్ణయ్య, పార్లమెంటు సభ్యులు యస్ వి యల్ నరసింహారావుగార్లు 86 గ్రామాలు పర్యటించారు చాలవలసినంత రాయితీ చౌదరిగారు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు

మాతాంధ్రప్రభుత్వం ఎదుర్కొనబోతున్న అనేక అభివృద్ధిపనులను ఈ సభలలో వివరించారు సర్కారు-రాయలసీమవాసుల్ప్రత్యేక భిన్నంకాకుండా చేయడానికి, పదవీ వ్యామోహంతోలు పక్షాలు అరికట్టడానికి, అభివాదపక్షాలు విశ్వసంఘటన జరుపవలసిన ఆవశ్యకతను గ్రామీణులకు వివరించారు కుంగభద్రపై ఆనకట్టయినీ ఆంధ్రకే యివ్వాలని, బళ్ళారిలో ప్రజాభిప్రాయం సేకరించాలని, ఆసిఫ్ అప్పుల సంపకరించకయాలు సుప్రీంకోర్టు జడ్జి, రిటైర్డు అడ్వకేటుజనరల్, ఆర్థిక తత్తరల సంఘం పరిశీలించాలని తీర్మానాలుచేశారు

నేరస్థ జాతులకు విద్యా సౌకర్యాలు

కర్నూలు, జూలై 16: జిల్లా కృషిక్ లోక్ పార్టీ కార్యదర్శి యం వెంకటయ్య గారిలా విజ్ఞప్తి చేస్తున్నారు

మద్రాసు ప్రభుత్వం 1949 సెప్టెంబరు 28 వ తేదీన అన్ని జిల్లా కలెక్టర్లకు పుత్తడ్యులు పంపి యున్నారు కాని అన్ని విద్యా సంస్థలకు వంపలేదు అందువలన చాలా తరగతులకు చెందిన కులాల పిల్లలు విద్యార్థులు యింకా జీతాలు చెల్లిస్తున్నారు కొందరు చెల్లించవలసి వస్తున్నారు 186 పాత నేరస్థజాతులకు యీపుత్తడ్యు ద్వారా విద్యా సౌకర్యాలు కలుగచేయబడినవి కాని యింకా చట్టం అమలులో వుండుట కోసమేయను తప్పజాతులకు దొంగలని, దొంగకులాలని కూడా (గుంటూరు జిల్లా) పిలుస్తున్నారు ఈ విధేయాలు పోగొట్టాలంటే ప్రభుత్వం పిరిని కూడ పెద్దోళ్లు జాతులుగా పరిగణించి వుద్యోగాల విషయంలో సౌకర్యాలు కలుగ చేయాలి కాపట్టి ప్రభుత్వం యిప్పించాలి."

భీమవరంలో చౌక దుకాణాలు

సురపాలకసంఘం కృషి

భీమవరం, జూలై 17 భీమవరంలో బియ్యంధరలు విపరీతంగా పెరిగిందనే ఈపట్టణంలో పదకడు కాకాలం నెలకొల్పవలసిన అవసరం గురించి జిల్లా కలెక్టరుపట్టు రాయవారం వచ్చేందు కొరకు పురపాలక సంఘాన్ని పురపాలక సంఘంవారు శనివారం జరిగిన సమావేశంలో నియమించారు సమావేశానికి చైర్మన్ ఎల్ వెంకట్రాయుయ్యగారు అధ్యక్షత వహించారు గత మూడు సంవత్సరాలలో ఈ పురపాలకసంఘంయొక్క ఆదాయం మూడులక్షల రూపాయలకు మించినది కనుక ఈ పురపాలకసంఘాన్ని రెండవ తరగతి పురపాలకసంఘంగా పరిగణించదమని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు ఈ పురపాలకసంఘాని కొక కాపిటరీ ఇంజనీరును, ఆరోగ్యశాఖాధికారిని నియమించమని ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు ఉన్నత పాఠశాలలోని బాలికల గ్రంథాలయ రుసుము సైన్సు, క్రాఫ్టు మొదలైన విభాగాలలో జరగకుండానికి నూతన కాలాలు రుసుం చెల్లించాలని నిర్ణయించారు

భీమవరం కళాశాల అటెండర్ల జీతం పెంపుదల

భీమవరం, జూలై 17: స్థానిక డబ్ల్యు జి వి కళాశాల పాలకవర్గం వారు తమ కళాశాలలో పని చేసే అటెండర్ల జీతంలో నెలకు అయిదు రూపాయల ఆదనపు అలవెన్సు మంజూరు చేశారు పనిచేసేవారికి జి వెంకయ్య నాయుడుగారు అధ్యక్షతన సమావేశం కళాశాలకు, అనుబంధంగానున్న ఉన్నత పాఠశాలకు ఉద్యోగులను నియమించారు.

భీమవరంలో ధాన్యంధరలు

భీమవరం, జూలై 17: భీమవరంలో ధాన్యంధరలు ఈ వారంలో చెప్పుకోతగ్గంతగా తగ్గలేదు మిగతా ఆహార ధాన్యాల ధరలుకూడా విపరీతంగా నున్నవి 166 పౌనులబస్తా కి చిలి పాంబాలు 33 రూపాయలు అమ్ముడున్నాయి మిగతా ధాన్యాలధర లిలి కృష్ణ కొటుకులు బస్తా 31 రూ అక్కులు బస్తా రు 30 8 0, గరికెలు బస్తా రు 28 0-0, బియ్యంధరలు, 164 పౌనుల బస్తా కిచిలి 48 రూ కృష్ణకొటుకులు బస్తా 47 రూ అక్కులు బస్తా 44 రూ గరికెలు బస్తా 41 రూపాయలు

హత్యానేరానికి సెషన్సు విచారణ

తిరుపతి మేజస్ట్రేట్ ఉత్తర్వు

తిరుపతి, జూలై 17: తిరుపతి నివాసి శ్రీ అవుల నీలయ్య అను అయన సెషన్సు విచారణకు పంపిస్తూ స్థానిక సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ వి వి నరసింహంగారు తీర్పు చెప్పారు హత్యనేరానికి ఆయనపుమీద ఇండియన్ పీనల్ కోడ్ లోని 302వ సెక్షన్ ప్రకారం పోలీసువారాయనను అరెస్టు చేసి చార్జిషీట్ దాఖలుచేశారు.

వాణిజ్యమండలి నివేదికపై విమర్శ

పాయకరావుపేట, జూలై 16 తమ గ్రామ సంఖ్య తగ్గించాలని వాణిజ్య మండలివారు ప్రభుత్వానికి సూచించడం జరిగిన్నట్లు వార్తలు వచ్చినవి కాని, అలా సరళ సరిగా లేక, చేనేతపట్టల పుత్పత్తి తగ్గినదనీ, యిప్పటికీ గ్రామాలలో చేనేతవారే గ్రామీణుల అవసరాలను తీరుస్తున్నారనీ, 60 వేల మిల్లు కార్మికులకొరకు 2 కోట్లమంది చేనేత వారిని నిరుద్యోగులుగా చేయడం అర్థంలేదనీ, ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని చీరలు, ధోవతులు చేనేతపరిశ్రమగా కుటీరపరిశ్రమగా ఆదరించాలనీ, విశాఖ జిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి యర్ర రామారావుగారు ప్రకటిస్తున్నారు.

పంచాయతీ అధ్యక్షుల నమూనా

కంభం, జూలై 14: ఈదినం ఇప్పటి కంభం, ఆత్మకూరు తాలూకాలలో పంచాయతీ అధ్యక్షుల సమావేశం డిప్యూటీ పంచాయతీ అధికారు పి వి నారాయణ రెడ్డిగారి అధ్యక్షతన జరిగినది అధ్యక్షులు సమావేశం ప్రారంభిస్తూ గ్రామాల అభివృద్ధి పంచాయతీలమీద ఆధారపడివున్నదనీ, పెద్ద అధ్యక్షులు గ్రామీణుల అభివృద్ధికి కృషి చేస్తే ఎప్పుడూ వారు ప్రజల విశ్వాసానికి పాత్రులవుతారనీ ఈ పద్ధతిని సరిగా చాలనీ అన్నారు

యడ్లపల్లి మేజరు పంచాయతీ

తెనాలి, జూలై 12: తెనాలి తాలూకా యడ్లపల్లి మేజరు పంచాయతీ ఎన్నికలలో శ్రీ మన్నె సత్యనారాయణగారు అధ్యక్షులుగా పోటీలేకుండా ఎన్నుకోబడిరి

దావులూరు

అధ్యక్షులు శ్రీ కోగంటి కోటయ్యగారు, సభ్యులు అంబటి పాపెం జోన్నలగడ్డ గంటయ్య గొట్టుపుకర్రల గంటయ్య, దావులూరు శేషరావు కమిటి సుబ్రహ్మణ్యం, తుమ్మలూరు వెంకటేశ్వర్లు తుమ్మలూరు కాశీశం కాశీ

కొనుటకు అవకాశందొరికి ప్రయత్నం జరుగుచున్నందున ఇప్పుడైనా దయచేసి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలున్న "విశాఖపట్నం" నుండు ఆంధ్రరాష్ట్ర శాశ్వతమైన రాజధానిగా నిర్ణయించిన కారణంచేతనని" కృషిక్ లోక్ పార్టీ కార్యదర్శి వెంకట నారాయణదొర (తాలూకు) ఆంధ్రపత్రిక ప్రతినిధితో అన్నారు

శ్రీ వెంకట నారాయణ దొరగారు ఆంధ్రరాష్ట్రంలో "7 వ షెడ్యూలు లోని 13 (3) వ పేరాలో "కర్నూలు" అని మారుటకు బదులు "విశాఖపట్నం" అని చేర్చాలని ఈ అసెంబ్లీ శిఫారసు చేయవలసిన అని సరళ జోటీసు ఇచ్చినట్లు తెలిపారు.

కృషిక్ లోక్ పార్టీ నిన్న మహాపౌర రాజధానిగురించిన పరిణామాలను పరిశీలించినప్పుడు "తిరుపతి"కి ప్రత్యామ్నాయముగ "విశాఖపట్నం" గురించి కూడ పరిశీలించి విశాఖపట్నం శాశ్వతమైన విశాఖపట్నం రాజధానిగ వుండుటకు కాలం తగిన నగరమని మనుషులు అభిప్రాయ పడినట్లుకూడ తెలుస్తున్నది.

కర్నూలులో శాశ్వతమైన రాజధాని ఏర్పాటుకు పొరబాట్లు లేవని తెలుసుకొని జూన్ 5 తేదీ నిర్ణయము మార్చుకొనుట అవసరమని భావించి ముఖ్యంగా కృషిక్ లోక్ పార్టీ సభ్యులు కూడ కూలించినందుకు సర్వ సౌకర్యాలు కలిగిన విశాఖపట్నములో శాశ్వతమైన రాజధాని చేయగోరే పక్షమునకు పక్షలో జరిపిన సంప్రదింపులు అంగీకారమని ఆశిస్తున్నామని శ్రీ వెంకట నారాయణగారు అన్నారు

విజయవాడలో ఆంధ్ర రాజధాని

పశ్చిమగోదావరిజిల్లా యువజనసంఘం విజ్ఞప్తి

తాడేపల్లిగూడెం, జూలై 18 మూడుమూలలున్న కర్నూలులో ఆంధ్రరాజధానిని ఏర్పాటుచేయడం ఆంధ్రుల అభివృద్ధికి భంగకరమనీ, అన్ని ప్రాంతాలకు సౌకర్యంగా వున్న విజయవాడలో ఆంధ్ర రాజధాని నేర్పరచాలనీ, [illegible] కార్యక్రమం [illegible] పశ్చిమగోదావరిజిల్లా యువజనసంఘం కార్యదర్శి తీర్మానించింది ఈవిషయం [illegible] నారాయణరాజుగారు [illegible] తెలిపినారు

మరొకవేళ కనీసం కర్నూలు కాకపోతే పశ్చిమ గోదావరిజిల్లా యువజనసంఘం కార్యదర్శి తీర్మానించింది ఈవిషయం [illegible] నారాయణరాజుగారు [illegible] తెలిపినారు

మద్రాసులో జరుగుతున్న రాష్ట్రాభివృద్ధి సంఘం సమావేశంలో ఆంధ్రరాజధానిని ఏర్పాటుచేయడం ఆంధ్రుల అభివృద్ధికి భంగకరమనీ, అన్ని ప్రాంతాలకు సౌకర్యంగా వున్న విజయవాడలో ఆంధ్ర రాజధాని నేర్పరచాలనీ, [illegible] కార్యక్రమం [illegible] కర్నూలు రాజధానిగా నిర్ణయించడంలో కల కష్టనష్టాలను వివరిస్తూ మాట్లాడారు.

ఆంధ్రరాష్ట్ర అవతరణ జూలై 1, అనగా ఆగస్టు 1 వ తేదీ కాబట్టి కైదీలందరిని విడుదలచేయాలని, అనంతపురంజిల్లాలలో రైతులు మారీలు రైతులకు కార్యకర్తలపై పెట్టిన కేసులు ఉపసంహరించాలని, మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాలు చేశారు

హైద్రాబాదు ప్రజాసాయకులపై విధింపబడిన ఆంక్షలను రద్దుచేయాలని జైళ్లలోవున్న రాజకీయ కైదీలను విడుదల చేయాలని సంస్థాన ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు

విశాఖపట్నాన్ని సమర్థిస్తూ వెంకటనారాయణదొర ప్రకటన

మదరాసు, జూలై 20: "శాశ్వతమైన రాజధాని విషయంలో లోగడ పొరపాటు జరిగిందనీ, కర్నూలులో రాజధాని ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు లేవని గ్రహించి దానిని మార్చు కోవడానికి ప్రభుత్వం సిద్ధపడినదనీ, విశాఖపట్నం రాజధానిగా ఎన్నుకొనవలెనని మదరాసు రాష్ట్ర సభ్యులను కోరుతూ తీర్మానం చేశారు

కర్నూలు మరొకసారి రాజధాని ఏర్పాటుకు కావలసిన సౌకర్యాలు లేవని గ్రహించి దానిని మార్చు

ఇప్పుడు! మీకు మెక్లీన్స్ వారు క్లోరోఫిల్ చేరిన
మరొక మహత్తరమైన టూత్‌పేస్టు నొసగుచున్నారు!